



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

గురువారం 29 మే 2025 పేజీలు 11


# యువత భవిష్యత్తు బంగారు బాటలో!

▶▶ రాజీవ్ యువ వికాసం నిరుద్యోగులకు ఒక వరం: ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

▶▶ జూన్ నుంచి సెప్టెంబరు వరకూ మూడు దశల్లో అమలు - కలెక్టర్లతో భట్టి సమీక్ష






మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్, (మే, 28): నిరుద్యోగ యువత తమ కాళ్లపై తాము నిలబడి, కుటుంబాన్ని పోషించుకునే విధంగా "రాజీవ్ యువ వికాసం" పథకాన్ని ప్రవేశపెట్టినట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బుధవారం సచివాలయంలో ఆయన, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎస్ రామకృష్ణరావుతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మిగతా 3లో

# మా కుటుంబాలను రోడ్డున పడేసే రిజర్వాయర్‌ను ప్రభుత్వం రద్దుచేయాలి

▶▶ ఇర్విన్ రిజర్వాయర్ నిర్మాణంతో ముంపుకు గురయ్యే మూడు గ్రామాల బడుగు, బలహీనవర్గాల రైతుల భూములు ▶▶ గత ప్రభుత్వహయంలో ఇర్విన్ రెవెన్యూ శివారులోని 1171 ఎకరాలతో పాటు ప్రస్తుత ప్రభుత్వం అధనంగా మరో 300 ఎకరాల్లో డిఎల్ఐ రిజర్వాయర్ నిర్మాణానికి కసరత్తు ▶▶ రిజర్వాయర్ నిర్మిస్తే 938 రైతు కుటుంబాలు 1500 ఎకరాల భూములు కోల్పోయి రోడ్డునపడతారు ▶▶ ఎకరాకు 8లక్షల 4వేల రూపాయల భూపరిహారం రైతుకుటుంబాలకు తీవ్రనష్టం ▶▶ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇర్విన్ రిజర్వాయర్ నిర్మాణ యోచనను విరమించుకోవాలి లేదంటే భూనిర్వాసిత రైతులకు ఎకరాకు రూ.50లక్షల పరిహారం ఇవ్వాలి ▶▶ మాడ్గులలో భూనిర్వాసిత రైతుల ధర్నా, రాస్తారోకోలో ఇర్విన్ మాజీ సర్పంచ్ రాజమోని పుష్పలతజంగయ్యయాదవ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 28): ఉమ్మడి నల్లగొండ జిల్లా డిండి నుండి శివన్నగూడెంకు సాగునీటిని తరలించేందుకు చేపట్టిన డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పథకంలో భాగంగా మాడ్గుల మండలం ఇర్విన్ రెవెన్యూ శివారులో గత ప్రభుత్వం 1171 ఎకరాలతో పాటు ప్రస్తుత ప్రభుత్వం అధనంగా మరో 300 ఎకరాల భూమితో కలిపి సుమారు 1500 ఎకరాల్లో నిర్మించ తలపెట్టిన రిజర్వాయర్‌తో పేద, మధ్యతరగతివర్గాల రైతుల కుటుంబాలు ఉన్న ఎకరా, అర ఎకరా భూములు కోల్పోయి రోడ్డునపడతారని ఇర్విన్ మాజీ సర్పంచ్ రాజమోని పుష్పలతజంగయ్యయాదవ్ అన్నారు. మిగతా 2లో

# కొత్త ఇంటి నిర్మాణం కలేనా

▶▶ నష్టం కలిగిస్తున్న నిర్మాణ సామగ్రి ▶▶ లక్షలు నష్టపోతున్న యజమానులు, కొనుగోలుదారులు ▶▶ ఎంఆర్పీ రేట్లే లేని వస్తువులు ▶▶ గ్యారెంటీలు ఉండవు .. వారంటీలు అంతకన్నా ఉండవు ▶▶ వినియోగదారులను మోసం చేస్తున్న దుకాణదారులు ▶▶ ఆయా శాఖల అధికారుల దృష్టి కొరవడిన వైనం

జాతకంలో నాల్గవ స్థానం బాగుంటే సొంతిల్లు కట్టుకుంటారనేది జోతిష్యులు చెప్పే అంశం. నాల్గవ స్థానం బాగుండే సంగతి మాటేమో గానీ ఇల్లు కట్టాలంటే ఒళ్లుగుల్లై తడిసి మోపెడైపోతుందన్న మాట వాస్తవం. పేదవాడి దగ్గర నుంచి ఉన్నవారి వరకు అందరూ తనకు తగ్గ స్థోమతలో ఇల్లు నిర్మించుకోవాలని కలలు కంటారు. పరిస్థితులు అనుకూలించి ఇంటి నిర్మాణం ప్రారంభిస్తే అసలు కన్నా కొసరు జాస్తి అన్నట్లుగా... ఇంటి నిర్మాణం క్షణాల్లో అయిపోతుంటే పైపై మెరుగులకు వాడే వస్తువులకే అధిక వ్యయం అయిపోతుంది. వీటి విషయంలో ఆయా దుకాణదారులు నిబంధనలు పాటించడం లేదు. ఎంఆర్పీలు లేని వస్తువులు, నాణ్యత లేని సామాను, బిల్లులు లేని వ్యాపారం వెరసి వినియోగదారుడికి భారీ నష్టం జరుగుతోంది. భవన నిర్మాణ రంగంపై, వ్యాపారాలపై విజిలెన్స్ అధికారులు దృష్టి సారిస్తే కోట్ల రూపాయల అక్రమాలు బయటపడుతాయి. మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 28) :

3 లో



తేమ శాతం ఎక్కువ ఉన్న రైతులకు ఇబ్బందులు లేకుండా

# ధాన్యం తూకాలు చేయాలి



- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

పెద్దేముల్ , మేజర్‌న్యూస్( మే 28): రుతుపవనాలు ముం దుగానే రావడంతో దాన్యం రైతులకు ఇబ్బందులు ఉన్నందున వరి ధాన్యం తడిసిన రైతులకు నష్టం వాటిల్ల కుండా దాన్యాన్ని రైస్ మిల్లర్లకు చేరవేస్దేకు తక్షణ చర్యరు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుదవారం పెద్దేముల్ మండల మంబాపూర్‌లో తాండూరు డీసీఎంఎస్ అధ్వర్యలో చేపట్టిన వరి కోనుగోలు కేంద్రంను తనికి చేశారు. మిగతా 3లో

# రహదారులు ఇలా.. ప్రయాణాలు సాగించేది ఎలా..?

▶▶ అడుగడుగునా గుంతలు, రోడ్లు వాహనదారుల అగచాట్లు

▶▶ పన్నుల వసూళ్లపై చూపుతున్న శ్రద్ధ ప్రజలకు మౌలిక వసతుల కల్పించడంలో చూపడం లేదని ప్రభుత్వ యంత్రాంగంపై మండిపడుతున్న స్థానికులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 28): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పో రేషన్ పరిధిలోని హైదర్ షాకోట్ నుంచి బైరాగి గూడకు వెళ్లే ప్రధాన రోడ్డుమార్గం అధ్వాన్నంగా మారింది. మిగతా 2లో



# మా కుటుంబాలను రోడ్డున పడేసే రిజర్వాయర్‌ను ప్రభుత్వం రద్దుచేయాలి








**మొదటిపేజీ తరువాయి...** గత ప్రభుత్వ హాయంలో రిజర్వాయర్ నిర్మాణానికి సర్వే చేపట్టిన సమయంలోనే స్థానిక నాయకులు, భూనిర్వాసిత రైతులతో అప్పటి మంత్రులు, ఎమ్మెల్యేకు విన్నపించడంతో రిజర్వాయర్ రద్దుచేసినట్లు చెప్పినప్పటికి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు కనీస సమాచారం ఇవ్వకుండ, ఎలాంటి దండోరా వేయించకుండ రైతుల భూములకు గత 9యేండ్ల కిందట నిర్ణయించిన పరిహారాన్ని గుట్టుగా భూనిర్వాసిత రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేయడం బాదాకరమని మాజీ సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు రిజర్వాయర్ నిర్మాణంతో భూములు కోల్పోయే ఇర్విన్, నల్లజెర్వు, వెల్దండ మండలం అజిలాపూర్ గ్రామాలకు చెందిన వందలాది మంది రైతులు, వివిధ పార్టీల నాయకులతో కలిసి మాడ్గుల మండల కేంద్రంలో బుధవారం పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయ సముదాయం ఎదుట మాల్ - మాడ్గుల ప్రధాన రహదారిపై భూనిర్వాసిత రైతులంతా బైటాయించి ధర్నా, రాస్తారోకో చేయడంతో సుమారు గంటన్నర సేపు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా ఇర్విన్ మాజీ వార్డుసభ్యులు కొప్పుల శివరాజ్‌గౌడ్, ఈసం తుప్పలయ్యగౌడ్, పగుడాల శ్రీశైలం, బిఆర్‌ఎస్ నాయకులు జార్జిరెడ్డి, కడారి అల్లాజీ యాదవ్, గుండె ఎల్లయ్యగౌడ్, బిజెపి నాయకులు ఇరివెంటి భూపేష్‌చారి, శ్రీశైలంగౌడ్, మాదాసు వెంకటయ్యగౌడ్, దామర్ల అశోక్‌ప్రజాపతి , ప్రజానాట్యమండలి కళాకారులు, సి.పి.ఐం నాయకులు, కట్ట అంజి, పులికంటి రమేష్‌లు భూనిర్వాసిత రైతులకు సంఘీభావం ప్రకటించి ఆందోళనలో పాల్గొన్నారు. ప్రధాన రహదారిపై రాస్తారోకో చేస్తున్న భూనిర్వాసిత రైతులకు మాడ్గుల ఎస్.ఐలు నాగరాజుగౌడ్, రాఘవేందర్‌లు నచ్చజెప్పడంతో అక్కడి నుండి మాడ్గుల తహసీల్దార్ కార్యాలయం ముందుకు చేరుకొని బైటాయించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పుష్పలతజంగయ్య యాదవ్, సి.పి.ఎం నాయకులు కట్ట అంజి, బిజెపి మండల అధ్యక్షులు పెద్దయ్యయాదవ్ తదితరులు మాట్లాడుతూ రిజర్వాయర్ నిర్మాణంతో కేవలం బడుగు, బలహీనవర్గాలకు చెందిన రైతుల భూములే ముంపుకు గురై వారి కుటుంబాలు ఉపాధిని కోల్పోయి రోడ్డునపడతారన్నారు. 2016లో అప్పటి ప్రభుత్వం ఎకరాకు 8లక్షల4వేల రూపాయలు నిర్ణయించగా సుమారు 9యేండ్ల అనంతరం అదే పరిహారంను ప్రస్తుత ప్రభుత్వం రైతులకు చెల్లిస్తున్నదని మండిపడ్డారు. అంతేగాకుండ రిజర్వాయర్‌కు సేకరిస్తున్న 1400 ఎకరాల పైచిలుకు భూమిలో మొత్తం సాగులో ఉండి పేద రైతులు జీవనోపాధి పొందుతున్నట్లు తెలిపారు. అంతేకాకుండ ఈ భూముల్లో వందల సంఖ్యలో తాటి, ఈత వనాలు ఉండంతో స్థానికంగా వున్న వందలాదిమంది గౌడ కులస్థులు కల్లుగీతతో ఉపాధి పొందుతున్నట్లు పేర్కొన్నారు. పేద, మధ్యతరగతిరైతు కుటుంబాలను రోడ్డున పడేసే ఇర్విన్ రిజర్వాయర్‌ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దుచేయాలని, లేనిపక్షంలో గత 9యేండ్ల కిందట నిర్ణయించిన భూపరిహారంకు బదులుగా ప్రస్తుత భూ ధరలకు అనుగుణంగా ఎకరాకు 50లక్షల రూపాయలు చెల్లించాలని మాజీ సర్పంచ్ పుష్పలతజంగయ్య యాదవ్ తదితరులు డిమాండ్ చేశారు. భూనిర్వాసిత రైతులకు న్యాయం జరిగేవరకు ఆందోళన విరమించేది లేదని వారు తేల్చిచెప్పారు.అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మాడ్గుల తహసీల్దార్ వినయ్‌సాగర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన భూనిర్వాసిత రైతులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# పల్లె ప్రజలంతా సంతోషంగా ఉన్నారు : బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్ గౌడ్



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (మే 28): కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెడుతున్న పథకాల కారణంగా ప్రజలంతా సంతోషంగా ఉన్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాల్‌రాజ్‌గౌడ్ అన్నారు. బుదవారం మండల పరిధిలోని మధురాపుర్ గ్రామంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల భూమిపూజ కార్యక్రమంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్లుగా బీఆర్‌ఎస్ మాటలతో పబ్బం గడిపిందని, గ్రామాల్లో ఒక్కరికి కూడా ఇండ్లు ఇవ్వలేక పోయిందన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు అందిసుతందని అదేవిదంగా ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందన్నారు. ఇండ్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు విడతల వారిగా వస్తాయని ఎవ్వరూ అధైర్యపడ వద్దన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ ప్రజాపాలన కొనసాగిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గ్రామాలు అబివృద్ధి బాటలో పయనిస్తున్నాయని, రానున్న రోజుల్లో పట్టణాలకు దీటుగా గ్రామాలు కనిపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివారెడ్డి, మాజీ ఎంపిటిసి భార్గవ్‌కుమార్ రెడ్డి, నాయకులు పుల్లారెడ్డి, పినమోని శ్రీనివాస్, అమర్నాథ్ రెడ్డి, కృష్ణయ్య, భబిత, బుచ్చిరెడ్డి, మదుసుధన్ గౌడ్, రామేశ్వర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, గణేశ్, సందీప్, పాండు నాయక్, వెంకటేశ్ , అక్బర్, పంచాయితీ కార్యదర్శి వంశి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వీర్లపల్లికి ఘనస్వాగతం పలికిన సిడి తాండవాసులు



నందిగామ, మేజర్‌న్యూస్ (మే 28): నందిగామ మండలం సిడితాండలో వివిధ అభివృద్ధి పనుల భూమిపూజకు విచ్చేసిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు తాండవాసులు, నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా మాజీ సర్పంచ్ జటావత్ రాజునాయక్ ఆధ్వర్యంలో మహిళలు మంగళహారతులతో ఎదురేగి ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని చాకలిదానిగుట్టతాండ, తాటిగడ్డ తాండలలో ఆయన ఇందిరమ్మ ఇండ్లు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్, మాజీ వైస్‌ఎంపీపీ ఎం మంజుల తులసిరామ్, నందిగామ సింగిల్ విండో చైర్మన్ రాజగోపాల్, పంచాయతీ కార్యదర్శి రవీందర్ నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు జంగా నర్సింహులు, కాంగ్రెస్ నాయకులు రాందాస్, తుల్య, ఆనంద్, బిచ్చ, గబ్రుచవాన్, విస్లావత్ గోపాల్, రూప్ సింగ్, లింబియా, విజయ్ నాయక్ , చందర్ ,పాతులవత్ శ్రీను నాయక్, ఎం రవి నాయక్, జెటావత్ లక్ష్మణ్ నాయక్ తదితరులు ఉన్నారు.

# రహదారులు ఇలా..
## ప్రయాణాలు సాగించేది ఎలా..?



**మొదటిపేజీ తరువాయి...** దీని కారణంగా వాహనదారులు ప్రతి రోజు ప్రయాణాలు కొనసాగించలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీనికి తోడు రోడ్లు అధ్వాన్నంగా ఉండటంతో తీవ్ర ట్రాఫిక్ జాం అవుతుందని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఉదయం, సాయంకాలం సమయాల్లో ట్రాఫిక్ జాం తీవ్ర స్థాయిలో ఉంటుందని ఉద్యోగాలకు సకాలంలో వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న కారణంగా గుంతలలో నీరు నిండిపోయి వాహనాలు పాలవుతున్నాయని, ఆ నీటి గుంతల్లో నుంచి వాహనాలు వె ళ్లడం వల్ల బురద చిల్లి పాదాచారులపై పడుతుందని తెలిపారు. సమస్య జటిలంగా ఉందని అధికారులు వీలైనంత త్వరలో మరమ్మతులను చేయించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. పన్నుల వసూళ్లపై ఉన్న శ్రద్ధ ప్రజలకు మౌలిక వసతులను కల్పించడంలో అధికారులు చూపడం లేదని యంత్రాంగంపై మండిపడుతున్నారు. రోడ్లను బాగు చేయాలని కనీసం మరమ్మతుల అయినా చేపట్టాలని కార్పోరేషనర్ కమిషనర్‌కు మొరపెట్టుకున్న కనికరం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందిస్తాం

- ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను ఇస్తున్నాం
- రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి



షాబాద్ మేజర్ న్యూస్ ( మే 28 ) : షాబాద్ మండలం కేంద్రంలోని అంతారం, షాబాద్ హెడ్ క్వార్టర్, సంకేపల్లి గూడా,నగర్ కుంట, హైతాబాద్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లకు చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య భూమి పూజ చేసి లబ్ధిదారులకు ప్రొసీడింగ్ సర్టిఫికెట్ అందించారు. వీరితోపాటు రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు.
ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, సర్దార్ నగర్ మార్కెట్ చైర్మన్ సురేందర్ రెడ్డి, మాజీ ఎం.పీ.టీ.సీ కుమ్మరి చెన్నయ్య, గుండాల అశోక్, మాజీ సర్పంచులు జనార్దన్ రెడ్డి,ఖజామియా పటేల్, నరేందర్ రెడ్డి, మహేందర్ గౌడ్, జంగయ్య, లింగం, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 28): తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో త రలివెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షుడు డప్పు నవీన్ కుమార్, గండిపేట్ మండలంలోని మున్సిపాలిటీల అధ్యక్షులు, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు అంకం శ్రీనివాస్, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్, మాజీ ఎంపీటీసీ భోగాల శ్రీనివాస్, డాక్టర్ రాజారామ్, మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఇంటి నిర్మాణం కలేనా...

○ నష్టం కలిగిస్తున్న నిర్మాణ సామగ్రి
○ లక్షలు నష్టపోతున్న యజమానులు, కొనుగోలుదారులు
○ ఎంఆర్పీ రేట్లే లేని వస్తువులు
○ గ్యారెంటీలు ఉండవు .. వారంటీలు అంతకన్నా ఉండవు
○ వినియోగదారులను మోసం చేస్తున్న దుకాణదారులు
○ ఆయా శాఖల అధికారుల దృష్టి కొరవడిన వైనం




**మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 28) :** సొంతింటి కలలను నిజం చేసుకుంటామని సామాన్య, మధ్య తరగతి ప్రజలు జీవితంలో ఒకే ఒక్కసారి తమ కలల రూపం గృహాలను నిర్మించుకుంటుంటే ఆ గృహాలకు వాడే భవన నిర్మాణ సామాగ్రి విక్రయాల్లో రొంబ మోసాలు జరుగుతున్నాయి. ఎంఆర్పీ రేట్లు వస్తువులపై ముద్రించి కనిపించవు. వారంటీలు, గ్యారెంటీలు అసలే ఉండవు. దుకాణాదారులు చెప్పిన రేట్లే వేదం. విషయాలు తెలియని భవన నిర్మాణ యజమానులు ఆయా వస్తువులకు వేలు, లక్షలు చెల్లించుకుంటూ నాణ్యత లేని సరుకులు కొనుగోలు చేసుకుంటూ అలాగే భవన నిర్మాణాలను కొనసాగిస్తున్నారు. మండల కేంద్రంలో భవన నిర్మాణంలో ఉపయోగించే అనేక వస్తువులను విక్రయించే దుకాణాలు సుమారు 100కు పైగా ఉన్నాయి. ఈ దుకాణాల్లో కొందరు వ్యాపారులు కొంత న్యాయబద్ధమైన వ్యాపారాన్ని కొనసాగిస్తుండగా మరి కొంతమంది రొంబ మోసాలతో భవన నిర్మాణదారుల జేబులు కొల్లగొట్టేస్తున్నారు.

భవన నిర్మాణ తొలి దశలో నిర్మాణానికి కావాల్సింది ఎక్కువగా స్టీల్, సిమెంట్, ఇటుకలు. వీటిలో స్టీల్, సిమెంట్ రేట్లు బ్రాండ్లను బట్టి ఒక్కో దుకాణంలో ఒక్కో రేట్లు పలుకుతున్నాయి. ఇక ఇటుకలు రేట్లు కూడా కొంచెం అటుఇటుగా ఉంటున్నాయి. ఆ తర్వాత భవన నిర్మాణం 50 శాతం పూర్తయిన తర్వాత కిటికీలు, తలుపులకు కొనుగోలు చేసే వెల్డింగ్ ఇనుము, చెక్కల విషయాల్లో అనేక మతలబులు జరుగుతున్నాయి. చెక్కల కోసం టేకు, తుమ్మ, వేప తదితర రకాలున్నాయి. వీటిల్లో కూడా ఫస్ట్, సెకండ్ క్వాలిటీలంటూ రేట్లను గందరగోళంగా చెబుతుంటారు. ఫస్ట్ క్వాలిటీ రూ.7 నుంచి రూ.10 వేలు పైన పలుకుతుండగా.. సెకండ్ క్వాలిటీ రూ.5 నుంచి రూ.6 వేలు పలుకుతోంది. ఈ చెక్కల కొనుగోళ్లలో కూడా అనుభవం లేని నిర్మాణదారులు నష్టపోతున్నారు. ఇక ఫ్లోరింగ్కు వాడే గ్రానైట్, మార్బుల్, టైల్స్ విషయంలో ఎన్నో మతలబులు ఉన్నాయి. రకరకాల పేర్లు, అనేక కంపెనీల పేర్లు చెప్పి రేట్ల విషయంలో తేడాలు చూపుతున్నారు. గ్రానైట్, మార్బుల్లు అడుగు రూ.60 నుంచి రూ.350 వరకు ఉంటున్నాయి. అలాగే టైల్స్ విషయానికొస్తే ఇవి కూడా రూ.40 నుంచి రూ.150 వరకు పలుకుతోంది. టైల్స్కు గ్యారెంటీలు, వారంటీలు ఇవ్వడం లేదు. ఇక కిచెన్, బాత్రూములలో వేసే టైల్స్కు ప్రత్యేక ధరలు ఉన్నాయి. ఈ ధరల్లో కూడ అనేక వ్యత్యాసాలు ఉన్నాయి. ఈ వస్తువులకు సంబంధించి ఎంఆర్పీలు ఎక్కడా కనిపించవు. దుకాణాదారు చెప్పిందే రేటు.. కొనుగోలుదారు కొనుక్కున్నదే రేటు. మనిషిని బట్టి తీసుకునే పరిణామం లాటును బట్టి రేట్లు మారుతున్నాయి. ఇక లెట్రిన్, బాత్రూములలో వాడే లెట్రిన్ షీట్లు, కిచెన్లలో వాడే వాష్ బేసిన్లు, స్టీల్ డీసులు, కుళాయిలు, పంబ్లర్ సామాన్ల విషయంలో రొంబ మోసాలు జరుగుతున్నాయి. వివిధ కంపెనీల పేరుతో మార్కెట్లో ఉన్న పంబ్లర్ సామాన్లు వేల నుంచి లక్షలు పలుకుతున్నాయి. అయినా వీటికి వారంటీ, గ్యారెంటీ అసలు ఉండడం లేదు. కొనుగోలు చేసుకుని బిగించుకున్న మూడేళ్ల లోపే రిపేర్లకు లోనవుతున్నాయి. ఇక మంచినీటి



పైపులుగా బాత్రూములు, లెట్రిన్లకు పైపులుగా వాడే పైపుల విషయంలో పేరొందిన కంపెనీలు మాత్రమే ఎంఆర్పీ రేట్లకు విక్రయిస్తుండగా... మార్కెట్లో అనేక రకాలైన డూప్లికేట్ పైపులు కూడా రాజ్యమేలుతున్నాయి.

వీటి మన్నిక ఎన్నాళ్లో చెప్పలేని పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇక ఎలక్ట్రికల్ సామానుల విషయానికొస్తే వీటిల్లో కూడా పిండి కొద్ది రొట్టె అన్నట్లుగా ఒకే కంపెనీ వస్తువుల్లోనే రకరకాల మార్పులు వస్తువులు ఉంటున్నాయి. వీటి మన్నిక, నాణ్యతలు కూడా అనుమానాస్పదంగానే ఉన్నాయి. ఇక ఆయా భవనాలపై కప్పులకు ఇటీవల కాలంలో చల్లదనం అందం కోసం ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీఓపీ) చేయిస్తున్నారు. ఈ పీఓపీకి ఉపయోగించే మెటీరియల్లో కూడా నాసిరకం నుంచి ఓ రకం వరకు ఉంటున్నాయి. ఇందుకు ఉపయోగించే షీట్లు అధ్వానంగా ఉంటున్నాయి. వీటికి ఇంత కాల పరిమితి అని గ్యారెంటీ లేదు. విక్రయదారులు సరైన బిల్లులు ఇవ్వడం లేదు. గ్యారెంటీ, వారెంటీ కార్డులు అసలే ఇవ్వడం లేదు. స్టెయిన్లెస్ స్టీల్ కొళాయిలు, వాష్ బేసిన్ డీసులు అని చెప్పి ఇచ్చినా రెండేళ్లు తిరిగే సరికి అవి తుప్పు పట్టిపోతున్నాయి. పైన ఉన్న
స్టీల్ పూత పొర దెబ్బతింటుంది. మెట్లకు వేసే స్టీల్ విషయంలో కూడా అనేక అక్రమాలు ఉన్నాయి. తలుపులకు పెట్టే లాక్ లు, గడిల విషయంలో కూడా అనేక రకరకాల రేట్లు కనిపిస్తున్నాయి. అందేంటని అంటే వస్తువును బట్టి రేటు.. కంపెనీని బట్టి విలువ అంటూ సమాధానాలు ఇస్తున్నారు. ఉదాహరణకు తలుపుల లాక్లను చూస్తే రూ.2 వేలు నుంచి రూ.20 వేల వరకు ఉంటుంది. అలాగే వాల్కేర్, గోడలకు వేసే రంగుల విషయాల్లో కూడా అనేక మోసాలు జరుగుతున్నాయి. పేరొందిన కంపెనీల వాల్కేర్ లు, రంగులు అయితే కొన్నాళ్ల పాటు మన్నికగా ఉంటున్నాయి. పేరులేని కంపెనీల రంగులు వేసిన కొద్ది నెలలకే పెచ్చు పెచ్చులుగా రాలి కిందపడిపోతున్నాయి. మళ్లీ రంగుల కోసం రంగులు వేసే పెయింటర్ల కోసం భవన యజమానులు జేబుల్లో డబ్బులు పెట్టుకుని పరుగులు తీయాల్సిన పరిస్థితులు తలెత్తుతున్నాయి. భవన నిర్మాణానికి తల్లిలాంటి దైన ముందు భాగంలో ఎలివేషన్కు వాడే పరికరాల్లో కూడా అనేక మోసాలు జరుగుతున్నాయి.

ఇక గ్లాస్ పరికరాల విషయానికొస్తే అడుగు రూ.100 నుంచి రూ.1000 వరకు పలుకుతోంది. అసలైన భవన నిర్మాణ యజమాని వినియోగ దారుడు కాగా.. ఈ వినియోగదారుడికి ఆ వస్తువుల నాణ్యతలు, విలువలు, రేట్లపై సరైన అవగాహన ఉండదు. ఇదే అదునుగా భావిస్తున్న ఆయా వస్తువుల దుకాణాదారులు మాటలే పెట్టుబడిగా చేసుకుంటూ మాటలతో మాయాజాలం చేస్తూ తమ దుకాణాల్లో ఉన్న భవన నిర్మాణ సామాగ్రిని అధిక ధరలకు అంటకడుతున్నారు. ప్రభుత్వాలు ఈ భవన నిర్మాణ వస్తువులపై, ఎంఆర్పీ రేట్లు ముద్రించే విధంగా చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

విధి లేని పరిస్థితుల్లో నిర్మాణదారులు అలాంటి వస్తువులను అధిక ధరలకు కొనుక్కుని లక్షలు, కోట్లు నష్టపోతున్నారు. ఇప్పటికైనా వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ఈ కోణంలో ఆలోచించి భవన నిర్మాణ సామాగ్రి దుకాణాలపై వాటి అమ్మకం రేట్లపై చర్యలు తీసుకోవాల్సి ఉంది. మాన్యుడికైనా.. సామా న్యుడికైనా ఒకే వస్తువు... ఒకే రేటు అన్న విధంగా విక్రయాలు చేసేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది. గత కొంతకాలంగా భవన నిర్మాణ సామాగ్రి విక్రయాల్లో జరుగుతున్న మోసాలపై, రేట్లపై ప్రభుత్వం స్పందించి పూర్తి చర్యలు చేపట్టాల్సి ఉంది.





### తేమ శాతం ఎక్కువ ఉన్న రైతులకు ఇబ్బందులు లేకుండా

## ధ్యానం తుకాలు చేయాలి

మొదటిపేజీ తరువాయి...



ఆరబెట్టిన ధాన్యంను పరిశీలిస్తున్న కలెక్టర్

ఆవరణలో ఆర బెట్టిన ధాన్యంను పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యలు తెలసుకున్నారు.సమయానికి తుకాలు కాక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నామని, సమయానికి తుకాలు కావడం లేదని రైతులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన కలెక్లర్ వరి కొపుగోలు కేంద్రం ఆవరణల్లో తేమ ఎక్కువ ఉన్నా వెంటనే తుకాలు చేయాలని , వెంటనే రైస్ మిల్లరల్లకు ధాన్యంను తరలించాలని సంబందిత అధికారులకు ఆదేశించారు. రాష్ట్రంలో రుతుపవణాలు ముందుగా రావడంతో వర్షాలు కురియటం జరుగుతుందని దీని వల్ల ధాన్యంను ఆరబెట్టడం ఇబ్బందులు ఉన్నందున తేమ ఎక్కువ ఉన్నా రైతులకు నష్టం వాటిల్లకుండా వరి ధాన్యంను రైస్ మిల్లర్లకు చేరవేయడం జరుగుతుందని కలెక్టర్ రైతులకు తెలియచేశారు. వరి ధాన్యంను రైస్ మిల్లర్లకు చేరవేసేందుకు లారీలను, హ హోలీలలకు. ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలియచేశారు.ఇప్పటి వరకు తుకం చేసిన ధాన్యంను వెంటనే మిల్లర్లకు పంపాలన్నారు. వారితో పాటు అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ తదితరులు ఉన్నారు.

## యువత భవిష్యత్తు బంగారు బాటలో!

మొదటిపేజీ తరువాయి...



జిల్లా కలెక్టర్ గౌతం

ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ, యువతను ఆర్థికంగా బలోపేతం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. జూన్లో రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకూ దరఖాస్తులను, జూలైలో రూ.1 నుండి 2 లక్షల దరఖాస్తులను, ఆగస్ట %-% సెప్టెంబరులో రూ.2%-%4 లక్షల దరఖాస్తులను మంజూరు చేసి గ్రౌండింగ్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. జూన్లోని దరఖాస్తుదారుల జాబితాను జిల్లా ఇంఛార్జి మంత్రులకు అందజేయాలని కలెక్టర్లకు సూచించారు. చిన్న గ్రామాల్లో ఒకే రకమైన యూనిట్లను కాకుండా భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఎంపిక చేయాలని, అభ్యర్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిలో నమ్మకం కల్పించాల్సిన అవసరముందని పేర్కొన్నారు. వ్యాపారానికి ప్రోత్సాహమిస్తూ, భవిష్యత్తులో సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అధికారులు అవసరమైతే నియమించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ గౌతం, అదనపు కలెక్టర్ రాధికా గుప్తా, డీఆర్డీవో సాంబశివరావు, బీసీ వెల్ఫేర్ అధికారిణి ఝాన్సీ రాణి, ఎస్సీ వెల్ఫేర్ అధికారి వినోద్ కుమార్, ఎల్డీఎం వెంకటేశ్వర్ రావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు మోసెస్, మైనార్టీ సంక్షేమ శాఖాధికారిణి కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన పరిగి ఎమ్మెల్యే



**దోమ, మేజర్ న్యూస్ (మే 28):** దోమ మండల పరిధిలోని దోర్నాల్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పరి అనంతయ్య కొడుకు రాములు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అందుబాటులో లేని కారణంగా గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు కలిసి బాధిత కుటుంబానికి 7500/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో దాసరి శ్రీనివాస్, పి. దామోదర్ రెడ్డి, పి. వెంకటరెడ్డి, బి. వెంకట నరసింహులు, వి. ఓంకార్, పి. నాగేందర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, పిచ్చకుంట్ల నర్సింలు, ఉప్పరి రాములు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులుపాలుగోన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనే అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు

★నందిగామ మండలం సిడితాండ, తాడిగడ్డతాండ, రంగాపూర్‌ల్లో ఇందిరమ్మ ఇండ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, సిసిరోడ్ల నిర్మాణపనులకు ఎమ్మెల్యే వీర్లపల్లి భూమిపూజ



నందిగామ, మేజర్‌న్యూస్ (మే 28): కాంగ్రెస్ ప్రభుత్వాల హాయంలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ పథకం ద్వారా ఇండ్లు మంజూర య్యాయని, తొమ్మిదిన్నరేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పేదలకు ఒక్క డబుల్‌బెడ్ రూం ఇల్లు మంజూరుకాలేదని షాద్‌నగర్ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వరంగసంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియ అని మొదటి విడతలో నియోజకవర్గ వ్యాప్తంగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్లతో పాటు రాబోవు రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని ఇండ్లు మంజూరుచేస్తుందని ఆయన పేర్కొన్నారు. నందిగామ మండలం సిడితండా, తాడిగడ్డ తండా, రంగాపూర్ గ్రామాలలో బుధవారం ఇందిరమ్మ ఇండ్లు, అండర్ డ్రైనేజ్, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిధిగా హాజరై స్థానిక నాయకులు, వివిధ శాఖల అధికారులతో కలిసి ఆయా అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నిరుపేదల పార్టీ అని, నిలువ నీడలేని నిరుపేదలకు గరీబి హటావో పథకం ద్వార కూడు, గూడు ,గుడ్డ కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నదన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటా సౌభాగ్యం తెచ్చేందుకు ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఏం శివ శంకర్ గౌడ్, మాజీ వైస్ఎంపీపీ ఎం మంజుల తులసిరామ్, మాజీ సర్పంచులు జటావత్ రాజు నాయక్ , ఎనుకొండ రమేష్ గౌడ్ , పంచాయతీ కార్యదర్శి రవీందర్ నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు జంగ నర్సింహులు, కాంగ్రెస్ నాయకులు తుల్చ, ఆనంద్, బిచ్చ, గబ్రుచవాన్, విస్లావత్ గోపాల్, రూప్ సింగ్, లింబియా, రాందాస్, విజయ్ నాయక్ , జ్ఞానేశ్వర్, నవాబ్‌పేట్ రవీందర్ గౌడ్, తోట మహేందర్, జింకల జంగయ్య, రాధకృష్ణ, కల్వకోలు శేఖర్ గౌడ్, సాంబయ్య, జెటావత్ లక్ష్మణ్ నాయక్ జింకల చంద్రశేఖర్,నవాబ్‌పేట్ రాజశేఖర్, చందర్ ,పాతులవత్ శ్రీను నాయక్, ఎం రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కంఠమహేశ్వరుడి అనుగ్రహంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**– మాడ్గుల మండల గౌడసంక్షేమ సంఘం అధ్యక్షులు గౌని నర్సింహ్మాగౌడ్**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 28): గ్రామాల్లో గ్రామదేవతలు, కులదేవతల ఆలయాల నిర్మాణంతో ప్రతియేటా దైవకార్యాలు చేయడం వల్ల సుఖశాంతులు వెల్లివెరుస్తాయని మాడ్గుల మండల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు గౌని నర్సింహ్మాగౌడ్ అన్నారు. భక్తిభావాలు, దైవచింతనలతో సమాజంలో శాంతి వెల్లివిరుస్తుందని, ప్రతి ఒక్కరు భక్తిభావాలు అలవర్చుకోవాలని ఆయన కోరారు. మాడ్గుల మండలం అవురుపల్లి, నల్లవారిపల్లి గ్రామాల శివారులో నూతనంగా చేపట్టే గౌడ కుల ఆరాధ్యులు కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి బుధవారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల గౌడసంక్షేమ సంఘం అధ్యక్షులు నర్సింహ్మాగౌడ్‌తో పాటు ఆయా గ్రామాల గౌడసంఘం నాయకులు, గీతాకార్మికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈసందర్భంగా వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య స్వామివారి ఆలయ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్థల దాత దశరథ్‌గౌడ్, గౌడ సంఘం నాయకులు గౌని నారాయణ గౌడ్, దేవుని రాములుగౌడ్, గౌని లాలయ్య గౌడ్, బాలమోని హరిమోహన్‌గౌడ్, గుండాలు గౌడ్, బాలగోని కృష్ణయ్యగౌడ్, బాలగోని మహేష్‌గౌడ్, నిరంజన్ గౌడ్, గౌని నర్సింహ్మా గౌడ్, గౌని వెంకటయ్య గౌడ్, ఆల్వాల వెంకటయ్య గౌడ్, బాలమోణి వెంకటయ్య గౌడ్, బాలమోని రవికుమార్ గౌడ్, వెంకట్ నారాయణ గౌడ్, మారుపాకుల వెంకటయ్య గౌడ్, బాలమోని మల్లేష్‌గౌడ్, గజ్జ కృష్ణయ్య గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, గౌని చిన్న నర్సింహ్మ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, గౌని వెంకటయ్య గౌడ్, గౌని సురేష్ గౌడ్, జెల్ల కృష్ణ గౌడ్, జగదీశ్వర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాభివృద్ధికి విరాళం అందించిన మాజీ జడ్పీటీసీ

## –ఆలయాభివృద్ధికి రూ.1లక్ష విరాళం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 28) ః చేవెళ్ల మండలంలోని తంగడపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ ఆలయాభివృద్ధికి చేవెళ్ల మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతీకృష్ణారెడ్డి రూ.1లక్ష విరాళం ఆలయ కమిటీ సభ్యులకు బుధవారం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. దాతలతోనే ఆలయాలు నిర్మించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచులు అనూషసత్తయ్యగౌడ్, రాములుగౌడ్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## దళిత సంక్షేమ సభ్యులకు సన్మానం



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 28): తెలంగాణ రాష్ట్ర ఉత్సవాల కమిటీ చైర్మెన్ ఇటుకల రాజు, బండ్లగూడ జాగీర్ మాజీ సర్పంచ్ గంగని హరికృష్ణ ఆధ్వర్యంలో దళిత సంక్షేమ సంఘం అధ్యక్షులు గంగని రాజుకు, ఉపాధ్యక్షులు గుండాడ అమూల్ రాజుకు, దళిత సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు గుండాడ శేఖర్‌కు తెలంగాణ రాష్ట్ర దళితరత్న అవార్డు రావడం చాలా సంతోషకరమని అన్నారు. ఇంకా దళిత సంక్షేమానికి తమ వంతు కృషి చేయాలని, సంఘాన్ని బలోపేతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. దళిత సంక్షేమ సంఘానికి ఇలాంటి వాళ్లు చాలా అవసరం, కృషి, పట్టుదల ఉన్న వాళ్లు బాగుండాలని ఆకాంక్షించారు.

## మా పొలాన్ని తమ పేర్లపై రికార్డుల్లో నమోదు చేయండి

**ఆర్డీవోకు వినతిపత్రం అందించిన రైతు**



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 28): మా భూమిని తమ పేరుపై రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయాలని రైతు ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. కందుకూరు మండలం ముచ్చర్ల గ్రామ పంచాయతీ ఉట్లపల్లి గ్రామానికి చెందిన బొర్ర బుచ్చయ్య( భిక్షపతి) బుధవారం మాజీ సర్పంచ్ తేరేటి లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ బక్క మల్లేష్‌ల ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా రైతు మాట్లాడుతూ... ముచ్చర్ల రెవెన్యూ పరిధి సర్వే నంబర్ 288/11లో తమ 5 ఎకరాల భూమి వారసత్వం నుండి వచ్చిందన్నారు. ఉట్లపల్లి గ్రామానికి చెందిన కుందేళ్ల రాములు తప్పుడు ధృవీకరణ పత్రం ప్రొసిడింగ్ 1621/199 ను సృష్టించి 2006-07 సంవత్సరంలో తన పేరును రెవెన్యూ రికార్డులో నుండి తొలగించి అతని పేరును నమోదు చేయించి పాసుపుస్తకాలు పొందాడని తెలిపారు. ఇట్టి విషయంపై ఇబ్రాహింపట్నం కోర్డుకు వెళ్లి పిటిషన్ వేయడం జరిగిందని, కందుకూరు పోలీస్టేషన్‌లో భూమి అక్రమ దారునిపై కేసు నమోదు అయ్యిందని వివరించారు. 1325/2012తో రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ ద్వారా ఆర్డర్ కాపీ తీసుకున్నాని, దీని ద్వారా ఆర్డీవో , తహసీల్దార్ లకు ఆర్డర్ కాపీ పెట్టుకుంటూ దరఖాస్తు పెట్టుకున్నానని తెలిపారు. హైకోర్టులో కూడా పిటిషన్ వేసినానని, ఫార్మా సిటీలో భూమికి నష్టపరిహారం ఇవ్వాలని కోరడం జరిందని బుచ్చయ్య తెలిపారు. మా భూమి అక్రమ దారునిపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని రైతు కోరాడు.కార్యక్రమంలో రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డాక్యా నాయక్ కుటుంబానికి చేయూత



మహేశ్వరం,మేజర్‌న్యూస్(మే28): మహేశ్వరం మండలంలోని డిజి తండాలో సుమారు 50 గొర్రెలు,మేకలు అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకుని సకాలంలో స్పందించి డాక్య నాయక్ పాడి రైతును పరామర్శించి మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి కెఎల్ఆర్ ట్రస్టు నుంచి 50000 యాభై వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు అనారోగ్యంతో రైతు డాక్య నాయక్ కు చెందిన 50 మేకలు, గొర్రెలు మృతి చెందాయి. ఈ విషయం తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి మరణించిన మేకలు గొర్రెలను సందర్శించారు. అనంతరం రైతును ఓదార్చి ధైర్యంగా ఉండాలని చెపుతూ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అధికారులకు ఫోన్ చేసి పాడి రైతు ను అందుకోవాలని, ప్రభుత్వం నుండి వచ్చే సహకారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూన యాదయ్య,కాకి ఈశ్వర్ ముదిరాజ్, వత్తుల రఘుపతి,బంగారు గల్లా లాజర్, సేవాదళ్ అధ్యక్షుడు హరికృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి,సేవియా నాయక్, గోపాల్ నాయక్, మోహన్ నాయక్, రామావత్ గోపాల్, మెగావత్ అర్య, రమావత్ యాది తదితరులు పాల్గొన్నారు

## విద్యానగర్‌లో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చొరవ చూపిన తలారి ప్రేమ్ కుమార్



గండిపేట్, మేజర్ న్యూస్ (మే 28): విద్యానగర్‌లో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి నార్సింగి మార్కెటింగ్ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్ చొరవ చూపారు. ఈ సందర్భంగా తలారి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ.. స్థానికంగా ప్రజలు ఎలాంటి సమస్యలు తలెత్తితే చొరవ చూపకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఏ సమస్య తన దృష్టికి వచ్చినా పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

### ధాన్యాన్ని మిల్లర్లకు చేరవేయటకు

# రవాణా సదుపాయం కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ ( మే 28 ):** వరి ధాన్యం తడిసి రైతులకు నష్టం వాటిల్ల కుండా ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు చేరవేసేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. బుధవారం కలెక్టర్ తన చాంబర్ లో వరి ధాన్యం సేకరణ, ధాన్యాన్ని మిల్లర్లకు చేరవేయటం, రవాణా సదుపాయం వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో రుతుపవనాలు ముందుగానే వచ్చినందున వర్షాలు కురియడం జరుగుతుందని దీనివల్ల ధాన్యాన్ని ఆరబెట్టడం ఇబ్బంది అవుతుందన్నారు. తేమ శాతం ఎక్కువగా ఉన్నప్పటికీ రైతులకు నష్టం వాటిల్లకుండా వరి ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు చేరవేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వరి ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు చేరవేసేందుకు అదనంగా లారీలను, హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లర్లకు చేరవేయాలని అధికారులకు సూచించారు. సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ డిఎంసిఎస్ రాము, జిల్లా రవాణా అధికారి వెంకట్ రెడ్డి, పౌరసరఫరాల అధికారులు, ట్రాన్స్పోర్టర్లు పాల్గొన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ కలిసి దారు వ్యవసాయ మార్కెట్ గిడ్డంగి ఆవరణలో, పెద్దేముల్ మండలం మంబాపూర్ వరి కొనుగోలు కేంద్రాలలో ఆరబెట్టిన వరి ధాన్యాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి రైతులతో మాట్లాడారు. రైతులకు నష్టం జరగకుండా ధాన్యాన్ని మిల్లులకు చేర్చే విధంగా చర్య తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# పది సప్లిమెంటరీ పరీక్షలు సజావుగా నిర్వహించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ (మే 28): 10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు. బుధవారం పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ తన ఛాంబర్లో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. పరీక్షలను ఎటువంటి సమస్యలు తలెత్తకుండా, పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుండి జూన్ 13వ తేదీ వరకు ఉదయం 9-30 నుండి ర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. పదవ తరగతి పరీక్షలకు సంబంధించి జిల్లాలో 20 పరీక్ష కేంద్రాల్లో 5308 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు ఆయన పేర్కొన్నారు.

**జిల్లాలో 20 కేంద్రాల్లో** పరిగి-3, తాండూర్-7, కొడంగల్-1, వికారాబాద్-5, మోనిపేట్-2, కుల్కచర్ల-2 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనునట్లు ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్స్, వాచ్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించ కూడదని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ కేంద్రాలను మూసి వేయించాల ని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద అత్యవసర మందులతో పాటు ఏఎన్ఎం, సిబ్బంది నియమిం చాలని వైద్యాధికారికి సూచించారు. అదేవిధంగా ఫర్నిచర్, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్లు, ఫ్యాన్లు ఉండే విధంగా ముందస్తుగా చర్యలు తీసుకోవాలన్నారు.

పరీక్ష సమయాలను దృష్టిలో పెట్టుకొని బస్సులను నడిపిందాలని తెలిపారు. పరీక్షలను అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. మాస్ కాపీయింగ్కు అవకాశం ఇవ్వకూడదని ఆయన తెలిపారు. ఈ సమన్వయ సమావేశంలో డీఈఓ రేణుకాదేవి, డిఎంహెచ్ వెంకటరవణ, ఆర్టీసీ డిపో మేనేజర్ అరుణ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బీసీ కులగణన లెక్కలను ప్రజల ముందు ఉంచండి

- తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్ చలసాని వెంకట్ యాదవ్
- 42% రిజర్వేషన్ ను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో తక్షణమే అమలు చేయాలి
- బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్



తాండూర్ మేజర్ న్యూస్ ( మే 28 ): తాండూరు పట్టణంలో న్యాయవాది కే గోపాల్ నివాసంలో ఏర్పాటుచేసిన పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్ చలసాని వెంకట్ యాదవ్ మాట్లాడుతూ... దేశంలో , రాష్ట్రంలో బీసీల అభ్యున్నతి కోసం ప్రభుత్వాలు వారి వైఖరిని తెలియజేయాలని డిమాండ్ చేశారు. బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు మరియు తాండూరు కన్వీనర్ రాజ్ కుమార్ కందుకూరి మాట్లాడుతూ రానున్న రోజుల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లను స్థానిక సంస్థల్లో అమలు చేయాలని అట్లాగే గతంలో జరిగిన కుల జన గణన లెక్కలను వాటి వివరాలను ప్రజల ముందు ఉంచి ప్రజలకు ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంత అని వారు పునరుద్ఘాటించారు. భారత రాజ్యాంగం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించినటువంటి జనాభా దామాషా ప్రకారం సామాజిక ఆర్థిక రాజకీయ సాంస్కృతిక రంగాలలో వారి వాటా ఉండాలి అని వారు తెలియజేశారు. రానున్న రోజుల్లో సబండవర్గాలన్నీ కలుపుకొని బహుజనులంతా ఏకమై ఐకమత్యాన్ని చాటుతూ రాజ్యాధికారాన్ని సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాండూరు న్యాయవాది కే గోపాల్, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు సయ్యద్ షూకూర్ ,బీసీ సంఘం నాయకులు యాదయ్య యాదవ్, బీసీ సంఘం నాయకులు అరుణ్ రాజ్ న్యాయవాది జిలాని తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు..

**కొడంగల్ సహాయ వ్యవసాయ సంచాలకులు శంకర్ రాథోడ్**



ఎరువుల దుకాణం తనిఖీ చేస్తున్న కొడంగల్ సహాయ వ్యవసాయ సంచాలకులు శంకర్ రాథోడ్

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 28):**నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు విక్రయిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కొడంగల్ సహాయ వ్యవసాయ సంచాలకులు శంకర్ రాథోడ్ అన్నారు. బుధవారం కుల్కచర్ల మండల కేంద్రంలో డీలర్ల విత్తనాలు, ఎరువుల షాపులను తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు కొనుగోలు చేసిన వస్తువుకు దుకాణదారులు రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. అధీకృత డీలర్ల వద్ద మాత్రమే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. షాపుల యజమానులు తప్పనిసరిగా రికార్డులు నిర్వహించాలన్నారు. షాపులకు లైసెన్స్ కలిగి ఉండాలని, స్టాక్ పాయింట్స్ వివరాలను తప్పనిసరిగా రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వీరస్వామి ఉన్నారు.

## రైతులకు సబ్సిడీ పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పరిగి టి. రామ్మోహన్ రెడ్డి



**దోమ, మేజర్ న్యూస్ (మే 28):** దోమ మండల పరిధిలోని దిర్సంపల్లి గ్రామం లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న వ్యవసాయ శాఖ సబ్సిడీ పథకం కింద 50% ధరకు రూపాయలకు పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని పరిగి ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే టి రామన్ రెడ్డి మాట్లా డుతూ..రైతులు తమ పంటలను పండించేందుకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను సబ్సిడీపై పొందే అవకాశం ప్రభుత్వం కల్పించింది. పచ్చిరొట్ట విత్తనాలను జనుములు, జీనుగా 50% ధరకు అందిస్తూ రైతులకు ఆదాయం మెరుగుపరిచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది.రైతులు తమ యొక్కపాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జతపరిచి రైతు సేవ కేంద్రాల్లో ఈ విత్తనాలను సబ్సిడీ ధరకు కొనుగోలు చేయవచ్చుఅన్ని ఈ అవకాశాన్ని ప్రతి రైతు వినియోగించుకోవాలి “ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దోమ మండల కాం గ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి, దోమ మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్ రావు, సొసైటీ చైర్మన్ యాదవ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాఘవేందర్ రెడ్డి, దోమ మండల వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**దోమ, మేజర్ న్యూస్ (మే 28):** దోమ మండలపరిదిలోని గంజి పల్లి తాండ, దిర్సంపల్లి,బ్రాహ్మణ పల్లి.బొంపల్లికీ చెందిన పలు వివాహాల్లో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ నాగిరెడ్డి సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె. రాజిరెడ్డి పరిగి నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి,అంజన్న, రవి, బాడెంపల్లి బ్రాహ్మణ పల్లి మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, ప్రదీప్ మోహన్ నాయక్ బ్రాహ్మణ పల్లిలో డప్పులతో స్వాగతం పలికారు ఆయా గ్రామాల బీఆరెస్ నాయకులు మల్లేష్ నర్సింలు తదితరులు ఆశీర్వదించారు.

# అరులైన ప్రతిఒక్క నిరుపేదలకు ఇళ్లు ఇస్తాం

- మొదటి విడత లో గ్రామానికి 20. ఇళ్ల చొప్పున ఇలా రెండు, మూడు విడతల్లో నిరుపేదలకు ఇస్తాం.
- ఆరులైన ప్రతికుటుంబానికి కొత్త రేషన్ కార్డులు వచ్చేనెలలో ఇస్తామని ఎమ్మెల్యే శంకర్ తెలిపారు.
- గత పది సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కాని ఒక్క ఇల్లు ఇవ్వలేదన్నారు.








జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మే:29): రంగారెడ్డి జిల్లా జిల్లేడు- చౌదరి గూడెం మండల పరిధిలోని వచ్యతండ , గనాపుర్ తండాలో, మరియు జిల్లేడు గ్రామములో బుదవారం నాడు స్థానిక ఎమ్మెల్యే శంకర్ చేతుల మీదుగా భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల లో నిరుపేదలకు అందరికీ ఇళ్లు మంజూరు చేస్తానని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కాని ఒక్క ఇళ్లు కాని ఇవ్వలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఒక్క యాడది లో నే ఉచిత బస్ ప్రయాణం,500 ల రూపాయలకే గాస్ సిలిండర్, 200. యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను ఇస్తున్నామని ఆయన తెలిపారు. రైతన్నలకు సన్న వడ్ల కు గిట్టు బాటు ధర తో పాటు ప్రతి కింటకు 500 ల రూపాయలు బోనస్ గా ఇస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు ఆధ్వర్యములో జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ వెంకట నర్సింహారెడ్డి. కొందుర్గ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏ. కృష్ణారెడ్డి. మాజీ ఎం పి టి సి సత్యనారాయణ రెడ్డి, బెక్కం శేసిధర్. బెక్కమ్ గిరిధర్ గోపాల్. ఎం. సత్యాయ్య. ఏళ్లేశ్వర్. కావాలి వెంకటేష్. బాలయ్య. ఎదిరా సురేందర్. మాజీ ఎం పి టి సి, మాజీ సర్పంచ్ బాల్ రాజు. సలీమ్. అజ్జూ. మాజీ ఎం పి టి సి. షాద్ నగర్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పిట్ట రజిత వెంకటయ్య. సింగిల్ విండో చైర్మెన్ చిట్టెం దామోదర్ రెడ్డిపాద్మారం లక్ష్మి సుధ నర్సింలు, తాటి శెట్టి మానిక్ ప్రభు. కావలి యాదయ్య, అమృతం దామోదర్, గలిగుడా మాజీ సర్పంచ్ యాదయ్య, వెంకట్ రాములు. మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ భాస్కర్, రామకృష్ణ, వెంకటేశ యాదవ్, రాజు, రవి కుమార్, ఇంద్రా నగర్ శేకర్, గొబ్రణయక్. చందు నాయక్. తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలోనే పేదలందరికి ఇండ్ల మంజూరు

**అప్పారెడ్డిపల్లి, పకీరతాండల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగులు అందజేసిన మాజీ జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి**






మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 28): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొదలు ప్రస్తుత తెలంగాణ రాష్ట్రం వరకు ఇండ్లులేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేసిన ఘనత కేవలం కాంగ్రెస్ ప్రభుత్వాలకే దక్కుతుందని మాడ్గుల మాజీ జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మూడువిడతలుగా లక్షలాది మంది పేదలకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇండ్లు మంజూరు కాగా నేడు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 2023 అసెంబ్లి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామి మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి గ్రామానికి మంజూరైన 15 ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు, పకీరతాండ గ్రామపంచాయతికి చెందిన 10మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగులను బుధవారం అప్పారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పల్లేటి జంగమ్మయాదయ్య, కాంగ్రెస్ నాయకులతో కలిసి మాజీ జడ్‌పిటిసి ప్రభాకర్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా పకీరాతాండలో లబ్ధిదారుల ఇంటి నిర్మాణానికి ఆయన భూమిపూజ చేసి నిర్మాణ పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ జడ్‌పిటిసి మాట్లాడుతూ లబ్ధిదారులంతా ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఇండ్లు నిర్మించుకుంటే నిర్మాణ పురోగతిని బట్టి ప్రభుత్వం 5లక్షల రూపాయల బిల్లులను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమచేస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియ అని మొదటి విడతగా మాడ్గుల మండలానికి 504 ఇండ్లు మంజూరుకాగా రాబోవు రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని ఇండ్లు మంజూరుచేస్తుందని, లిస్టుల్లో పేర్లు రానివారు ఆందోళన చెందాల్సిన పనిలేదని ఆయన వివరించారు. అనంతరం పకీరతాండలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో రూ.లక్షా 50వేల రూపాయలతో ఏర్పాటుచేసిన హైమాస్ట్ లైట్‌ను మాజీ జడ్‌పిటిసి ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. అంతకుముందు తాండనాయకుల ఆధ్వర్యంలో ఆయనను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అప్పారెడ్డిపల్లి మాజీ కోఆప్షన్ సభ్యులు కాస సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు ఉడుతల వెంకటయ్యగౌడ్, చందునాయక్, వడ్త్యా శ్రీనునాయక్, శ్రీనుబావోజీ, రఘునాయక్, మల్లేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# లబ్దిదారులందరికి ప్రభుత్వ పథకాలు

**-మీర్జాగూడలో ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 28) : లబ్దిదారులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుమ్మలపల్లి జనార్దన్ అన్నారు. మండల పరిధిలోని మీర్జాగూడ గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఇంటి మంజూరు పత్రాలు అందించి ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు వేసి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం పేదలందరికి న్యాయం చేస్తుందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య నాయకత్వంలో అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్దిదారులు 66గజాల్లో ఇండ్లు నిర్మించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు, నాయకులు తదితరులు ఉన్నారు.

## పేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన స్వర్గీయ ఎన్టీఆర్

**★నాయకులు ఎగ్గిడి సత్తయ్య, ఇంద్ర కంటి రవిందర్ గౌడ్**



కందుకూరు, మేజర్‌న్యూస్( జనవరి 28): సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అన్న సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసి, పేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన బడుదు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ నందమూరి తారకరామారావు అని నాయకులు ఎగ్గిడి సత్తయ్య, ఇంద్రకంటి రవిందర్ గౌడ్ కొనియాడారు. ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని బుధవారం కందుకూరు మండల కేంద్రంలో ఎన్టీఆర్ అభిమానులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతిని జరుపుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. మానవతావాది సంక్షేమ పథకాలతో నిరుపేద కుటుంబాలలో వెలుగు నింపిన గొప్ప నాయకులని, బడగు బలహీన వర్గాలకు రాజకీయాలలో భాగస్వామ్యం కల్పించిన మహనీయులు అన్నారు.పేదల జీవితాలను మార్చిన యుగపురుషుడు ఎన్టీఆర్ ఆశయ సాధనలో అనుక్షణం పని చేస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు సంఘి బాల్‌రాజ్, మాజీ జడ్పీటీసీ పెద్ద రామయ్య, బొమ్మరాజు మల్లేష్, గాదే యాదయ్య, గణపురం అంజయ్య, పోలేపల్లి భిక్షపతి గౌడ్,చిన్న ఐలయ్య, గిలికత్తుల మహేష్ గౌడ్, చిన్న ఐలయ్య, ఆయిల్ల సురేష్ గౌడ్, గడియ మహేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## యువతి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మె 28):యువతి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం, జల్ పల్లి మున్సిపాలిటీ, సబితా ఇంద్రారెడ్డి కాలనీకి చెందిన బామండ్ల బాలమణి, కుమార్తె బామండ్ల భవాని (24) ఈనెల 28న ఉదయం 9 గంటలకు శంషాబాద్ లోని గౌతమి కళాశాల నుండి సర్టిఫికెట్లు తీసుకువస్తానని ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదు. అనంతరం ఆమె తల్లి బాలమణి తన కూతురి నెంబర్ కు ఫోన్ చేయగా అది స్విచ్ ఆఫ్ అని ఉంది. దీంతో బాలమణి తన కూతురి గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో ఉన్న బంధువుల వద్ద వెతికిన ఫలించలేదు. అయితే తన కూతురిని సబితా ఇంద్రారెడ్డి కాలనీలో నివసించే మహేష్ అనే వ్యక్తి తీసుకెళ్లి ఉండవచ్చని అనుమానిస్తూ, బామండ్ల బాలమణి పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పశువుల అక్రమ రవాణాను అరికట్టాలి

- వచ్చే నెల 7న జరగబోయే బక్రీద్ పండుగను దృష్టిలో ఉంచుకుని పశువుల అక్రమ రవాణాను కట్టడి చేయాలి
- జిల్లా వ్యాప్తంగా వ్యూహాత్మకంగా మొత్తం 8 ప్రత్యేక తనిఖీ కేంద్రాలు
- జిల్లా ఎస్పి కె. నారాయణ రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ (మే 28):** పశువుల అక్రమ రవాణాను అరికట్టడానికి జిల్లా వ్యాప్తంగా వ్యూహాత్మకంగా మొత్తం 8 ప్రత్యేక తనిఖీ కేంద్రాలు (చెక్ పోస్టులు) ఏర్పాటు చేయబడ్డాయని జిల్లా ఎస్పి కె. నారాయణ రెడ్డి తెలిపారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు మరియు పశు సంవర్ధక శాఖ అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ... రానున్న నెల 7వ తేదీన జరగబోయే బక్రీద్ పండుగను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో పశువుల అక్రమ రవాణాను నిరోధించడానికి తీసుకోవలసిన చర్యల గురించి వివరించారు. అక్రమ రవాణాను అరికట్టడానికి జిల్లా వ్యాప్తంగా వ్యూహాత్మకంగా మొత్తం 8 ప్రత్యేక తనిఖీ కేంద్రాలు (చెక్ పోస్టులు) ఏర్పాటు చేయబడ్డాయని ఎస్పి తెలిపారు. ఈ చెక్ పోస్టుల వద్ద 24 గంటలూ పోలీసు సిబ్బంది పర్యవేక్షిస్తూ ఉంటారని, ప్రతి వాహనాన్నిక్షుణ్ణంగా తనిఖీ చేస్తారని ఆయన పేర్కొన్నారు. ఎవరైనా చట్టవిరుద్ధంగా పశువులను రవాణా చేయడానికి ప్రయత్నిస్తే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుందని ఆయన హెచ్చరించారు. పశువుల క్రయ విక్రయాలు జరిపే రైతులు మరియు వ్యాపారులు సంబంధిత గ్రామ పంచాయతీ లేదా మునిసిపల్ అధికారులచే ధృవీకరించబడిన అసలు రశీదులను తప్పనిసరిగా కలిగి ఉండాలని ఎస్పి సూచించారు. సరైన ధృవీకరణ పత్రాలు లేని పక్షంలో, అది అక్రమ రవాణాగా పరిగణించబడుతుందని మరియు సంబంధిత వ్యక్తులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయబడతాయని ఆయన స్పష్టం చేశారు. అంతేకాకుండా, ఎవరైనా పశువుల అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు సమాచారం తెలిస్తే, వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని ఆయన తెలిపినారు. ఈ సమావేశంలో జిల్లా వెటర్నరీ అధికారి సదానందం గారు మాట్లాడుతూ, పశువుల ఆరోగ్య సంరక్షణ మరియు వాటి గుర్తింపునకు సంబంధించిన నిబంధనల గురించి వివరించారు. ఈ సమావేశంలో వికారాబాద్, తాండూర్ మరియు పరిగి డివిజన్ల DSPలు మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి


సమావేశంలో హాజరైన పోలీస్ అధికారులు

# క్రీడాకారులకు అన్నీ రకాలుగా సహాయ సహకారాలు అందిస్తా ...

- క్రీడాకారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది.
- ముజీబ్ ఖాన్ చేస్తున్న సేవలు మహా గొప్పవి.
- ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి వెల్లడి

**తాండూరు మేజర్ న్యూస్:(మే 28)**
క్రీడాకారుల కోసం అన్నీ రకాలుగా సహాయ సహకారాలు అందిస్తా అని, ప్రభుత్వం కూడా వారికి అండగా ఉంటుంది అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి పేర్కొన్నారు.క్రీడా కారుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని బయటకు తేవాలి అని అన్నారు. తాండూరు పట్టణంలోని విలియమున్ పాఠశాల గ్రౌండ్ లో జరుగుతున్న రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలను ఆయన బుధవారం నాడు ప్రారంభించారు.జీఎంకే బిల్డర్స్ అధినేత ముజీబ్ ఖాన్ ఆధ్వర్యంలో జరుగుతున్న టోర్నమెంట్ ను ముజీబ్ ఖాన్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్బంగా పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు మరింత ముందుకు రావాలి అని అన్నారు. తాండూరు ప్రాంతంలో క్రీడాల అభివృద్ధి కోసం తాము గతంలో జాతీయ స్థాయి క్రీడా పోటీలను నిర్వహించం అని పట్నం గుర్తుచేశారు. క్రీడాకారులు విజయాన్ని, అపజయాన్ని, క్రీడా స్ఫూర్తి తో విజయల కోసం తపించి ముందుకు రావాలి అన్నారు. డబ్బులు సంపాదించడం ముఖ్యం కాదు అని సమాజ సేవ కోసం ఉపయెగించే వారే నిజమైన సేవకులు అన్నారు. ముజీబ్ ఖాన్ ఎన్నో సేవ కార్యక్రమాలు అభినందనీయం అని అన్నారు. ఆయన పేద వారికి ఇళ్ళు కూడా కట్టి ఇస్తున్నారు అని మహేందర్ రెడ్డి కొనియాడారు. జీఎంకే బిల్డర్స్ అధినేత ముజీబ్ ఖాన్ మాట్లాడుతూ తాండూరు ప్రాంతంకు సేవ చేయడం కోసం ముందు ఉంటా అని అన్నారు. తాండూరు ప్రాంతం నుండి ప్రభుత్వానికి అధిక ఆదాయం సమాకూరుతుంది అని గుర్తు చేశారు.సేవ కార్యక్రమాలు చేయడం తోపాటు,పేద ప్రజలకు అండగా ఉంటా అని అన్నారు.ముమ్మందు హెల్త్ క్యాంప్ లు కూడా నిర్వహిస్తా అని పేర్కొన్నారు.ఈ క్రికెట్ టోర్నమెంట్ లో నలభై టీమ్ లు పాల్గొంటున్నాయి అని, పదిహేను రోజుల పాటు టోర్నమెంట్ సాగుతుంది అని ముజీబ్ ఖాన్ పేర్కొన్నారు. అంతకు ముందు చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి టాస్ వేసి బ్యాటింగ్ చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు పురుషోత్తం రావు,డాక్టర్ సంపత్ కుమార్,గడ్డల రవి,రఘు,భగవాన్, తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరణ చేస్తున్న చీఫ్ విఫ్ పట్నం.



# ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం...

మేడ్చల్ జిల్లా రీజినల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి



**శామీర్ పేట, మేజర్ న్యూస్ (మే28)**
ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం అని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి అన్నారు.బుధవారం తూము కుంట మున్సిపాలిటీ పరిధిలోని దేవరయంజాల్ కు చెందిన ఎల్లంకి మహేందర్ గౌడ్ కి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.60 వేల చెక్కును బాధితునికి అందజేశారు.

సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.... సీఎం సహాయ నిధి పేద, మధ్యతరగతి కుటుంబాలకు కొండంత అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామ స్వామి దేవస్థానం చైర్మన్ లక్ష్మీనారాయణ (నాని), రామాలయం ధర్మకర్త గుడిసెని హరికృష్ణ పాల్గొన్నారు.

## తెలుగు ఖ్యాతిని పెంచిన మహనీయుడు ఎన్టీఆర్

### మాజీ సర్పంచ్ ఇ. శ్రీనివాస్ ముదిరాజ్



ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ సర్పంచ్ శ్రీనివాస్ ముదిరాజ్

**శామీర్ పేట, మేజర్ న్యూస్(మే28)**
తెలుగు ఖ్యాతిని పెంచిన మహనీయుడు ఎన్టీఆర్ అనీ దేవరయంజాల్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ ముదిరాజు అన్నారు. బుధవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం ఎన్టీఆర్ 102 వ జయంతి సందర్భంగా తూము కుంట మున్సిపాలిటీ పరిధిలోని దేవరయంజాల్ లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ..... రాజకీయంగా పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా, సినీ రంగంలో మంచి నటుడిగా, విశ్వవిఖ్యాత నట సార్వభౌమునిగా తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# ఉరివేసుకొని వ్యక్తి మృతి.....

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (మే 28)**
ఉరివేసుకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం..... శామీర్ పేట మండలం లాల్ గాడి మలక్ పేట గ్రామానికి చెందిన కొండే మల్లేష్ (57) వృత్తిరీత్యా ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కాగా ఆయన గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. మంగళవారం మధ్యాహ్నం బయటకు వెళ్లి వస్తానని చెప్పి ఇంటి నుండి వెళ్లి ఎంతకు తిరిగి రాకపోవడంతో చుట్టుపక్కల ఎంత వెతికిన ఆచూకీ లభించలేదు.



ఈ క్రమంలో బుధవారం ఉదయం అలియాబాద్ గ్రామలోని పెట్రోల్ పంపు సమీపంలో చెట్టుకు ఉరివేసుకుని వ్యక్తి వేలాడుతున్నట్లు గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారించగా లాల్ గడి మలక్ పేట గ్రామానికి చెందిన కొండే మల్లేష్‌గా గుర్తించారు. పోలీసులు శవపంచనామ చేసి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### జాబ్ మేళాను ప్రతి ఒక్కరు

# సద్వినియోగం చేసుకోవాలి

- కోటపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ నారాయణరెడ్డి
- నేడు తాండూరుల్లో జాబ్ మేళ

పెద్దేముల్, మేజర్‌న్యూస్( మే 28):
నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 29న తాండూరు నియోజక వర్గంలో నిర్వహించు జాబ్ మేళాకు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోటపల్లి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి బుదవారం ఓ ప్రకటనలో తెలియచేశారు. తాండూరు పట్టణంలో జరుగు జాబ్‌మేళకు తాండూరు స్థానిక శాశన సభ్యులు బుయ్యని మనోహర్‌రెడ్డి అధ్వర్యలో జరుగు జాబ్ మేళకు జిల్లా అధికారులతో పాటు పలువురు పాల్గోనటం జరుగుతుందన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో స్థానిక ఎమ్మెల్యే తాండూరులో జాబ్ మేళ నిర్వహించటం జరుగుతుందన్నారు. 52 పారిశ్రామిక రంగాల్లో సుమారు 10వేలకు పైగ నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విదంగా ఈ జాబ్ మేళను నిర్వహించటం జరుగుతుందన్నారు. అర్హత గత ప్రతి ఒక్కరు పాల్గోన్నాలని అవకాశంను సద్వినియోగం చేసుకోవాలన్నారు..తాండూరు పట్టణంలోని వినాయక సన్వేన్షన్ నందు నిర్వహించటం జరుగుతుందన్నారు.



# సీపీఐ ఇంటింటికీ ప్రచారం ప్రారంభం

- ప్రజా సమస్యల పరిష్కారానికి, రాష్ట్ర మహాసభల విజయానికి మేడ్చల్ జిల్లా సీపీఐ కార్యాచరణ



పార్టీ కార్యవర్గానికి సూచనలు చేస్తున్న ..రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.ఎస్.బోస్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్, (మే,28):** ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ఆగస్టు 19 నుండి 22 వరకు మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్‌లో జరగనున్న సీపీఐ నాల్గో రాష్ట్ర మహాసభల విజయాన్ని లక్ష్యంగా చేసుకొని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఇంటింటికీ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిందని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వివిఎస్. బోస్ తెలిపారు.
నూతనంగా ఏర్పడిన సీపీఐ జిల్లా కార్యవర్గ సమావేశం బుధవారం ఈసీఐఎల్‌లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్‌లో జరిగింది. ఈ సమావేశానికి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జీ. దామోదర్ రెడ్డి అధ్యక్షత వహించారు.
ఈ సందర్భంగా విఎస్. బోస్ మాట్లాడుతూ – "పాలకులు ప్రజల సమస్యలను విస్మరించారు. ఎన్నికల్లో నెగ్గిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కన పెట్టి, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. దేశంలో అమాయక మావోయిస్టులు, ఆదివాసీలను హత్య చేస్తూ కేంద్ర ప్రభుత్వం పౌర హక్కులను హరిస్తున్నది. మత రాజకీయాలకు తెరలేపి, మోదీ పాలన దేశాన్ని విభజిస్తున్నది" అని ఆరోపించారు. రాష్ట్ర మహాసభలకు సంబంధించి ప్రత్యేక ఆహ్వాన సంఘాన్ని జూన్ 4న కుత్బుల్లాపూర్‌లో ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.
ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ. యూసుఫ్ మాట్లాడుతూ – "పేద, మధ్య తరగతి ప్రజల సమస్యల పరిష్కారానికి సీపీఐ నిరంతర కృషి చేస్తోంది. రాష్ట్ర మహాసభలకు మేడ్చల్ జిల్లా ఆతిథ్యం ఇవ్వడం గర్వకారణం" అని అభిప్రాయపడ్డారు.
సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ మాట్లాడుతూ – "రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే, మేడ్చల్ జిల్లాలో పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి ఉద్యమానికి పిలుపు ఇస్తాం" అని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డీజీ. సాయిలు గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు జీ. దామోదర్ రెడ్డి, శంకర్ రావు, తోటపల్లి శంకర్, హరినాథ్ రావు, స్వామి, కె. ధర్మేంద్ర, జె. లక్ష్మీ, కృష్ణ, నర్సింహులు, శ్రీనివాస్, టి. సత్య ప్రసాద్ పాల్గొన్నారు.

# యుగపురుషుడు ఎన్టీఆర్

- భారతరత్నతో గౌరవించాలి
- పాతూరి వెంకట్రావ్ డిమాండ్


ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మే 28): నందమూరి తారక రామారావు యుగపురుషుడని, ఆయన తెలుగు ప్రజలకు, చలనచిత్ర రంగానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కమ్మసేవా సమితి షాద్‌నగర్ డివిజన అధ్యక్షులు పాతూరి వెంకట్రావ్ అన్నారు. బుదవానం షాద్‌నగర్ పట్టణ సమీపంలోని ఎంపి శే షయ్యనగర్ కమ్యూనిటీ హాల్‌లో కమ్మసేవా సమితి ఆద్వర్యంలో ఎన్టీఆర్ 102 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలందరి చేత అన్నగారు అని మనస్ఫూర్తిగా పిలుపించుకున్న నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగువారి సామాజిక రాజకీయ జీవనంలో ఎన్టీర్‌ది కిలక పాత్ర అని అన్నారు. ఉమ్మడి రాష్ట్రాలకు ఆయన చేసిన సేవలు ప్రజలు ఎనాటికి మరవరన్నారు. ఎన్టీఆర్ శతజయంతి అందరికీ పండగ వంటిదన్నారు. ఎన్టీఆర్‌ను గౌరవిస్తూ ఆయనకు భారతరత్నతో పురస్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమ్మ సేవా సమితి నాయకులు నాగేశ్వరరావు, సత్యనారాయణ, పినపాక ప్రభాకర్, వసంతరావు, మల్లేశ్వర రావు, పూర్ణ, సత్యనారాయణ, సుబ్బారవు, సురేశ్, కృష్ణారావు, సాంబయ్య, శ్రీనివాస రావు, కోటేశ్వర రావు, అప్పారావు, మస్తాన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# తరగతి గదుల్లో సెల్‌ఫోన్ నిషేధం

- విద్యాశాఖ ఆదేశాలు
- ఈ విద్యా సంవత్సరం నుంచి ఆంక్షలు మరింత కఠినం
- ఆదేశాలు పాటించకపోతే చర్యలు




మంచాల, మేజర్ న్యూస్ (మే 28) : ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులకు సెల్‌ఫోన్ వాడకంపై విద్యాశాఖ పూర్తిగా నిషేధం విధించింది. పాఠశాల పనివేళల్లో తరగతి గదుల్లో ఉపాధ్యాయులు ఇకపై సెల్‌ఫోన్లు వినియోగిస్తేకఠిన చర్యలు తప్పవంటూ రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. త్వరలో ప్రారంభం కానున్న విద్యా సంవత్సరం నుంచే సెల్‌ఫోన్ వినియోగంపై పూర్తి స్థాయిలో ఆంక్షలుఅమల్లోకి వస్తాయంటూ అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. ఇటీవల డీఈవోలతో పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి నిర్వహించిన సమావేశంలో స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అయితే ప్రభుత్వ పాఠశాలలో సెల్‌ఫోన్ నిషేదం గతంలో నుంచే అమలు చేసిన సంపూర్ణంగా విజయవంతం కాలేదు. చాలా చోట్ల ప్రభుత్వ పాఠశాలల్లో సెల్‌ఫోన్ వాడకం కొనసాగింది. చాలా వరకు ప్రైవేట్ పాఠశాలల్లో సెల్‌ఫోన్ వాడకం పూర్తిగా నిషేధం. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తుండగా ఉపాధ్యాయ వర్గాల్లో మాత్రం భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. పలు ప్రభుత్వ పాఠశాలల టీచర్లు భోదన పక్కనబెట్టి సెల్‌ఫోన్ మాట్లాడటం, ఫేస్‌బుక్, వాట్సప్, సోషల్ మీడియాలో ఉంటూ తరగతి గదిలో సెల్‌ఫోన్‌తో హల్చల్ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. బాధ్యతలు విస్మరించి విద్యార్థుల ఏకాగ్రతను దెబ్బతీసేలా కొందరు వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని ఎట్టిపరిస్థితిలో తరగతి గదుల్లో సెల్‌ఫోన్ వాడకుండా కట్టడి చేయాలని సర్కార్ భావించింది. విద్యాశాఖ అధికారులు తనిఖీలకు వెళ్లిన సందర్భంలో తరగతి గదుల్లో సెల్‌ఫోన్ వాడుతున్నట్లు ఎవరైనా ఫిర్యాదు చేస్తే కఠిన చర్యలు తీసుకోనున్నారు. అయితే సెల్‌ఫోన్ నిషేధం ఏ మేరకు అమలవుతుందో చూడాల్సిందే.

# బీజేఎంసీలో అభివృద్ధికి వంద రోజుల ప్రణాళిక

– కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ శరత్ చంద్ర

గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 28): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. బుధవారం కార్పోరేషన్ కార్యాలయంలో కమిషనర్ అండ్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాల మేరకు వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక తయారు, అమలు అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రోజువారి పనులు చేపట్టడానికి కార్యాచరణ, రూపకల్పనకు వార్డు అధికారులు సంబంధించిన వార్డులలో పర్యటించి సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడానికి కార్యాచరణను రూపొందించనున్నట్లు వివరించారు. కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆదేశాల ప్రకారం మార్గదర్శకాలను అనుసరించి వార్డు సమస్యలు గుర్తించడం పరిష్కరించడం, మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందించడం లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మంజులత, డిప్యూటీ ఈఈ జీ.యాదయ్య, ఆర్ఓ కే.శివకుమార్, ఏఈఈ వీ.రాజ్‌కుమార్, వివిధ సెక్షన్ల అధికారులు, సెక్షన్ అసిస్టెంట్లు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, ఆపరేటర్లు, శానిటరీ జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘట్‌కేసర్ జయపురి కాలనీలో... హైడ్రా కూల్చివేతలు



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మే, 28):ఘట్‌కేసర్‌లో మరోసారి హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. సర్వే నెంబర్ 559,563,566 లోని జయపురి కాలనీ లే-అవుట్‌లో పబ్లిక్ రోడ్లను కబ్జా చేసి నిర్మించిన గోడలను హైడ్రా అధికారులు బుధవారం జేసీబీలతో కూల్చివేశారు. వివరాల్లోకి వెళితే ఘట్‌కేసర్ ఔటర్ రింగ్ రోడ్డు పక్కన సర్వీస్ రోడ్డుకు ఆనుకొని ఉన్న 1968 నాటి జయపురి కాలనీ లే-అవుట్ లో ఇరవై ఏళ్ల క్రితం కొందరు ప్లాట్లు కొనుగోలు చేశారు. అయితే ఘట్కేసర్ కు చెందిన సింగిరెడ్డి రాంరెడ్డి,అల్లాడి హరీష్, వారి అనుచరులు బాబా తదితరులు ఒకవైపు, మరోవైపు మాధవరెడ్డి, వెంకటేశ్వర రావు తదితరులు ప్లాట్లను కబ్జాచేసి వ్యవసాయ భూమి అంటూ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించి రోడ్లను మూసివేశారు. దీనిపై ప్లాట్ల యజమానులు మామిడి సోమయ్య, ఏనుగు రామారావు, జగన్ తదితరులు గత ఫిబ్రవరిలో హైడ్రాలో ఫిర్యాదు చేశారు. వీరి ఫిర్యాదు మేరకు హైడ్రా కమీషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు జయపురి కాలనీ లే-అవుట్ ను సందర్శించి విచారణ చేపట్టిన హైడ్రా అధికారులు సైదులు, బాసిరెడ్డి తదితరులు బుధవారం ఆ లే- అవుట్ లోని రోడ్లకు అడ్డంగా అక్రమంగా నిర్మించిన ప్రహరీ గోడల కూల్చివేతలు చేపట్టారు. ఈ కూల్చివేతల్లో అల్లాడి హరీష్, సింగిరెడ్డి రాంరెడ్డి, బాబా తదితరులు నిర్మించిన ప్రహరీ గోడను కూల్చివేసిన హైడ్రా అధికారులు.. మరోవైపు ప్లాట్లను, రోడ్లను కబ్జా చేసిన మాధవరెడ్డి, వెంకటేశ్వర రావు తదితరులు అక్రమంగా ఏర్పాటు చేసిన ప్రహరీ గోడలు, రోడ్ల ఆక్రమణలపై రేపు విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని చెప్పారు.



పరిగి నియోజకవర్గానికి రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు చేసిన

# సీఎంకు ధన్యవాదాలు : పరిగి ఎమ్మెల్యే టి ఆర్ ఆర్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాంమోహన్ రెడ్డి.

**పరిగి. మేజర్ న్యూస్ (మే 28).**

పరిగి నియోజక వర్గానికి రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు చేసిన ముఖ్యమ ంత్రి రేవంత్ రెడ్డికి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాంమోహన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. బుధవారం ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.....15 రోజుల క్రితం తెలంగాణ రాష్ట్ర విద్య మరియు సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ (ఎండీ) గణపతి రెడ్డి మునిసిపాలిటీ పరిధిలోని విద్యారణ్య పూరి (తుంకుల్ గడ్డ )యందు రూ .200 కోట్లతో నిర్మించబోతున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి కావాల్సిన స్తల పరిశీలన చేయడం జరిగిందన్నారు. మంగళవారం ఇంటిగ్రేటెడ్ నిర్మాణానికి రూ.200 కోట్లు ప్రభుత్వం మంజూరు చేయడం చాలా సంతోషమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని కులాల, మతాలకు సంబం ధించిన విద్యార్థులు ఒకే పాఠశాలలో చదవాలని అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విద్యను అందించాలని లక్ష్యంతో ప్రతి నియోజకవర్గంలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మాణం పూర్తి చేసి ఈ విద్యాసంవత్సరం నుంచే ప్రారంభించాలనే లక్ష్యంతో ఇప్పటికే రాష్ట్రంలోని పలు నియోజకవర్గాలలో పనులు ప్రారంభమయ్యాయని, ముఖ్యమంత్రి పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించి భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దాలని ప్రధాన లక్ష్యంతో ఇంటిగ్రేటెడ్ స్కూల్లు నిర్మిస్తున్నారని పేర్కొన్నారు. పరిగి నియోజకవర్గానికి సంబంధించి తుంకలగడ్డ విద్యారణ్యపూరిగా పేరుగాంచి అన్ని రకాల పాఠశాలలు కళాశాలలు ఉన్నటువంటి ప్రాంతంలో ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మించడం జరుగుతుంద న్నారు. చదువుకుంటే ఎంతటి స్థాయికైన ఎదగడానికి అవకాశం ఉంటుందని కాబట్టి ప్రతి ఒక్కరు చదువులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలోమార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పని కృష్ణ, దోమ మండల పి ఏ సిఎస్ చైర్మెన్ యాదవ్ రెడ్డి, వైస్ చైర్మన్ అయూబ్, మండల అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, రాజా పుల్లారెడ్డి, రామకృష్ణ రెడ్డి, చాలా శ్రీనివాస పవర్, సర్వర్, అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

◆ పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి...



పరిగి. మేజర్ న్యూస్ (మే 28). జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్య మంత్రి వర్యులు, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) కృషి, ఎంతో మంది ఆత్మ బలిదానాల త్యాగాలు ఫలితం, ఎన్నో కేసుల, ఎన్నో అవమానాలు, జీవితం మొత్తం తెలంగాణ రాష్ట్రం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం సందర్భంగా, పరిగి నియోజకవర్గంలో మున్సిపల్ కార్యా లయంలో ప్రతి మండలంలో, ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో, పార్టీ కార్యా లయాల్లో, జాతీయ జెండాను, పార్టీ జెండాను ఆవిష్కరించి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని కార్యకర్తలకు ,యువకులకు సూచించారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎంతగానో కృషి చేసినటువంటి గొప్ప వ్యక్తులను వారు చేసిన ఉద్యమ పటిమను గుర్తుకు చేసుకోవాలని ఆయన కోరారు.

# బీసీ న్యాయవాదులకు ఉచిత శిక్షణ

✦ మేడ్చల్ జిల్లాలో నలుగురికి అవకాశం

✦ దరఖాస్తులకు చివరి తేదీ: జూన్ 5

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్, (మే 28):**

వెనుకబడిన తరగతులకు చెందిన న్యాయవాదులకు ఉచిత న్యాయశాస్త్ర శిక్షణ కల్పించనున్నారు. ఎంపికైన బీసీ అభ్యర్థులకు నెలవారీ భృతి, అవసరమైన పుస్తకాలు, ఇతర ఆర్థిక సాయంతోపాటు న్యాయపాలనలో మూడు సంవత్సరాల శిక్షణను ప్రభుత్వం కల్పించనుంది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో కేవలం నలుగురికే ఈ అవకాశమని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి టి. ఝాన్సీ రాణి ఒక ప్రకటన లో బుధవారం తెలిపారు.

**మూడు సంవత్సరాల శిక్షణ - నెలకు రూ.1,000 భృతి**

ఈ పథకం కింద ఎంపికయ్యే అభ్యర్థులకు నెలకు రూ.1,000 భృతి, అడ్వకేట్ జాబితాలో నమోదు కోసం రూ.585, లా పుస్తకాలు, ఫర్నిచర్ కొనుగోలుకు రూ.3,000 మంజూరవుతుంది. శిక్షణ పూర్తైన తర్వాత అభ్యర్థులు న్యాయవృత్తిలో స్థిరపడేలా చేయడం లక్ష్యంగా ఈ కార్య క్రమం చేపట్టినట్లు ఆమె వివరించారు.



జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఝాన్సీ రాణి

**అర్హతలు ఇలా:** అభ్యర్థులు యూజీసీ గుర్తింపు పొందిన లా కోర్సు పూర్తిచేసి, బార్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకోవా లి. వార్షిక ఆదాయం పట్టణ వాసులయితే రూ.2 లక్షల లోపు, గ్రామీణ వాసులయితే రూ.1.5 లక్షల లోపు ఉండాలి.

**దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ : జూన్ 5, 2025.**

ఆసక్తి గల బీసీ అభ్యర్థులు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి కార్యాలయం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఝాన్సీ రాణి పేర్కొన్నారు.

# పుట్టు పంచ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



చిన్నారిని ఆశీర్వదిస్తున్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి.

**పరిగి. మేజర్ న్యూస్ (మే 28)**

పరిగి మండల జాపర్ పల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు వెంకయ్య కూతురు పుట్టు పంచల కార్యక్రమంలో బుధవారం పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొని చిన్నారీని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పరిగి మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ సురేందర్ కుమార్, పరిగి మండల బిఆర్ఎస్ అద్యక్షులు ఆర్.ఆంజనేయులు, బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, రవి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, అనంతయ్య, మంచంపల్లి శ్రీనివాస్ తదితరులు, నాయకులు పాల్గొన్నారు.

ఇండ్ల మధ్య దహన సంస్కారాలు చేయవద్దు అంటూ

# వసంత వ్యాలీ, గోకులము నగర్ కాలనీ వాసుల ఆంధోళన

○ కోర్టు ఆదేశాలను లెక్క చేయకుండా నాయకుల రాజకీయ లబ్దికోసమే దహన సంస్కారాలు...

○ ఎంత మంది అధికారులకు పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు




ఇండ్ల మధ్య దహన సంస్కారాలు చేయవద్దని ఆందోళన చేస్తున్న కాలనీల వాసులు.

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(మే 28) :**

పోచారం మున్సిపాలిటీ పరిధి ఇస్మాయిల్ ఖాన్ గూడలోని వసంత వ్యాలీ కాలనీ, గోకులము నగర్ కాలనీ ఇండ్ల మధ్య కొంత మంది నాయకులు తమ రాజకీయ లబ్దికోసం కోర్టు ఆదేశాలను సహితం దిక్కరించి దహన సంస్కారాలు నిర్వహిస్తున్నారని సదర్ కాలనీల వాసులు మండిపడ్డారు. ఇస్మాయిల్ ఖాన్ గూడ వసంత వ్యాలీ, గోకులము నగర్ కాలనీ నివాసల మధ్య సర్వే నంబర్ 71 నుండి 75 వరకు ఉన్న ప్రభుత్వ భూమిలో కొంత మంది నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఎలాంటి అనుమతులు లేకుండా దహన సంస్కారాలు నిర్వహిస్తున్నారని, దీనిపై ఎంత మంది అధికారు లకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదని ఆరోపించారు. గత నెల క్రితం దహన సంస్కారాలు చేయవద్దు అంటూ మున్సిపాలిటీ అధికారుల దృష్టికి తీసుక వెళ్ళిన క్రమంలో మాజీ కౌన్సిలర్ గొంగళ్ళ మహేష్ ఇట్టి స్థలం స్మశాన వాటిక కాదు అని, సమీప కాలనీల ప్రజలు ఆంధోళన చెందవద్దని, ఇట్టి స్థలం అభివృద్ధికి మున్సిపాలిటీ నిధులు కేటాయించాలని అధికారులను కోరడం జరిగిందని చెప్పి ఇప్పుడు మాట మార్చి ఆయనే ముందు ఉండి దహన సంస్కారాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఇట్టి స్థలంలో ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించ వద్దని కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికి అధికారులు, నాయకులు అవేమి పట్టించుకోవడం లేదని మండిప డ్డారు. ఇది స్మశాన వాటిక అయితే ఇన్ని ఎళ్ళుగా ఎందుకు బోర్డు పెట్టలేదని కాలనీ వాసులు ప్రశ్నిం చారు. పోలీసులకు పిర్యాదు చేసిన తమ గోడు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైన అధికారులు స్పందించి ఇట్టి ప్రభుత్వ స్థలంలో దహన సంస్కారాలు చేయకుండా అధికారులు చర్యలు తీసుకోని కాలనీ ప్రజల దృష్ట పార్కుగా అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెండు కాలనీల నాయకులు, మహిళలు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పోలింగ్ బూత్‌ల వారీగా బీఎల్‌ఏలను నియమించుకోవాలి




**కొడంగల్, మేజర్ న్యూస్ (మే 28):**

రాజకీయ నాయకులు పోలింగ్ బూత్ ల వారీగా బీ ఎల్ఏ (బూత్ లెవెల్ అసిస్టెంట్)లను నియమించుకోవాలని తహసీల్దార్ బీ.విజయ్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వివిధ పార్టీల రాజకీయ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితాలో చేర్పులు, మార్పులు, తొలగింపులు తదితర వాటిపై చర్చించారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ అనిత, రాజకీయ నాయకులు ఇందనూర్ బషీర్, ఆసిఫ్ ఖాన్, రమేశ్ బాబు, బుస్స చంద్రయ్య, కృష్ణ యాదవ్, అర్షద్ అలీ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

# మా పొలాల సమీపంలో మైనింగ్ అనుమతులు వద్దు

## ప్రజాభిప్రాయ సేకరణలో రైతుల ఆందోళన




కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 28): మా పొలాల సమీపంలో మైనింగ్ అనుమతులు ఇవ్వవద్దని రైతులు ఆందోళన చేపట్టారు. మండంలోని కందుకూరు లో మైనింగ్ అనుమతులపై బుధవారం ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. కందుకూరు రెవెన్యూ పరిధిలోని సర్వేనంబర్ 333/ఈఈ/1/1/1, 338/అఅ/2/1,339/అఅ/అఅ/1,339/ఈ/2,339/అ/3,339/ఈఈ లలో ఓపెన్ కాస్ట్ పద్ధతిలో 4.75 హెక్టార్ల విస్తీర్ణంలో మెస్సర్స్ గాంగే మినరల్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, మైనింగ్ ఈఈ వెంకట నర్సయ్య,తహసీల్దార్ కె.గోపాల్ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. వ్యవసాయ బోర్లు పూడ్చుక పోతాయని, పంట పొలాలలో దుమ్ముధూళితో నష్ట పోతామని మాజీ ఎంపీటీసీ, రైతు సరికొండ పాండు వ్యతిరేకించారు. గత 15 సంవత్సరాల నుండి మైనింగ్ పనుల ఆగిపోవడంతో వ్యవసాయ బోర్లలో సమృద్ధి నీరు ఉండి పంటలు పండుతున్నాయని గుంద్ర సుధాకర్‌రెడ్డి తెలిపారు. మైనింగ్‌తో రెండు బోర్లలతో నీరు లేకుండా పోయిందని, బ్లాస్టింగ్‌తో పాడి ఆవులు, గేదెలు అమ్ముకున్నానని ఎన్‌టీఆర్ నగర్ తండా రైతు లచ్చనాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాభిప్రాయ సేకరణలో గ్రామ ప్రజలు, సమీపంలోని రైతులు లేకుండా నగరం నుండి కిరాయికి తెచ్చిన వారితో అభిప్రాయాలు తీసుకోవడం ఎంత వరకు సమంజసమని మండిపడ్డారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, పోలీసులు, మైనింగ్ శాఖ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు. ★మైనింగ్ అనుమతుల కోసం నివేదికలను మైనింగ్ శాఖ, పర్యావరణ ఉన్నాతాధికారులకు అందజేస్తామని ఆర్డీవో జగదీశ్వరరెడ్డి తెలిపారు. రైతులు, ప్రజలు మీ వ్యక్తిగత అభిప్రాయాలను లిఖిత పూర్వకంగా అందించాలని సూచించారు.

# పిర్జాపూర్‌లో బిసి సేన మహిళా కమిటీ ఎన్నిక

**- జండా మోసే వాడే జెండా ఎగుర వేయాలి అనే నినాదా ము తో ముందుకు సాగాలి - చౌదరి గూడెం మండల బి సి సేన మహిళా అధ్యక్షురాలు జయ శ్రీకాంత్**





జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మే.29): మండల పరిధిలోని పీర్జా పూర్ లో బుదవారం నాడు బి సి సేన మహిళా అధ్యక్షురాలు జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేశారు. గ్రామ అధ్యక్షురాలిగా తుమ్మ కింది సుకన్య కు, ఉపాధ్యక్షురాలు గుండు కాడి లక్ష్మీదేవి, ప్రధాన కార్యదర్శి గా ముట్ పూర్ మమత, సహాయకరుధర్శిగా నల్లగంటి మంగమ్మ, కోశాధికారిగా ముత్పుర్ బలమని, నసాని లక్ష్మి లను ఏక గ్రీవాంగ ఎన్నికొన్నట్టు అమే తెలిపారు. అమే మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల లో నీ మహిళలందరూ చైతన్యం కావాలని అమే పిలుపు నిచ్చారు. ప్రతి గ్రామంలో 40. నుండి 60. శాతం మంది మన బి సి లే అని ఆమె తెలిపారు. కాని మన బి సి లకు సరైన న్యాయం జరగటం లేదని అన్నారు. ఇప్పుడు అడ, మగ తేడా లేకుండా అందరూ కలిసి ఏకతటి పైకి రావాలని అమే కోరారు. మన హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షు రాలు బాస వరలక్ష్మి, కార్యదర్శులు చెన్న బాలరాజు, పృ ట శ్రీకాంత్, ఆ గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో గొర్రెల మృత్యువాత

## జీవనోపాధి కోల్పోయిన డాక్య నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన శ్రీరాములు యాదవ్

మహేశ్వరం,మేజర్‌న్యూస(మే28): మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం డిజి తాండ పరిధిలోని రైతు డాక్య నాయక్ కీ చెందిన 36 గొర్రెలు వీధి కుక్కల దాడిలో మృత్యువాత పడటం, 20పైగా గాయలపాలు కావడం జరిగింది. విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ బుధవారం మండంలోని డిజి తండాలో అందెల శ్రీరాములు యాదవ్ డాక్య నాయక్‌ని జరిగిన సంఘటనని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ.. రైతుకీ చెందిన గొర్రెలు పిచ్చి కుక్కల దాడిలో మృత్యువాత పడటం చాలా భాధాకరమైన సంఘటన అని అన్నారు. డాక్య నాయక్ కుటుంబం ఆత్మస్థైరం కోల్పోకుండా దైర్యంగా ఉండాలని కోరారు. ఈ విషయాన్నీ స్థానిక తహసీల్దార్‌తో ఫోన్లో మాట్లాడుతూ...డాక్య నాయక్ కుటుంబం రెక్కాడితే గాని డొక్కాడదని వారి ప్రధాన జీవనదారం పైన దాడి జరిగిందని ప్రభుత్వం తరుపున అధికారులను పంపించి నివేదిక తెప్పించుకొని ఆ కుటుంబానికి ఆర్థికంగా 5 లక్షల ఎక్సగ్రేషియా వచ్చేవిధంగా కృషి చేయాలని కోరడం జరిగింది.ఆ తర్వాత గ్రామ పంచాయతీ కార్యదర్శితో ఫోన్‌లో మాట్లాడుతూ జిహెచ్‌ఎంసి నుండి వీధి కుక్కలను తీసుకువచ్చి గ్రామ శివారులలో వదులుతుంటే మీ సిబ్బంది మీరు నిద్రపోతున్నారా అని ప్రశ్నించారు.బుధవారం కుక్కల దాడిలో గొర్రెలు రేపటి నాడు చిన్న పిల్లపైన దాడి జరిగితే పరిస్థితి ఏంటని నిలదీయడం జరిగింది. వెంటనే గ్రామ పంచాయతీ సిబ్బంది తో వీధి కుక్కలను గ్రామంలో లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం శ్రీరాములు డాక్య నాయక్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు యాదిష్, కిసాన్ మోర్చా జాతీయ నాయకులు పాపయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు పోతర్ల సుదర్శన్ యాదవ్, బీజేవైఎం మండల అధ్యక్షులు శ్రవణ్, మాజీ ప్రజాప్రతినిధులు శ్రీరాములు యాదవ్, రఘువీర్, బిజెపి సీనియర్ నాయకులు ముత్యం, హనుమంతు నాయక్, పంతు నాయక్, హరిలాల్, కృష్ణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# కొత్త రామ్ తండాకు బిటీ రోడ్డు మంజూరు



జిల్లేడు– చౌదరి గూడెం:( మే:29): మండల పరిధిలోని కొత్త రామ్ తండా రోడ్డు కు బుదవారం నాడు ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకర్ భూమి పూజ చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు ఆధ్వర్యములో జరిగింది. ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారిన తండాలకు రోడ్ల సవ్ కర్యం లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారో వారి కోసం ముఖ్యంగా నేను చొరవ తీసుకుని ఎట్టకేలకు ఈ రోడ్డు ను 2. కిలోమీటర్ల వరకు మంజూరీ చేయండి అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోరిక మేరకు మంజూరు చేశానని ఆయన తెలిపారు. ఆ తండా వాసులు స్థానిక సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు చాకలి శేకర్, విశ్లవత్ రాజు నాయక్, ఎల్. రాములు, వెంకటేష్, చెన్నయ్య. అంజి. శ్రీనివాస్. పి. రమేశ్. పి. శ్రీను. స్థానిక ఎం. అర్. ఓ జగదీశ్వర్. ఎం పి. డీ ఓ ప్రవీణ్ కుమార్. ఆయా తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులందరికి ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**–ఉద్యమకారుల ఫోరం చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మహేశ్వర్‌రెడ్డి**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 28) : ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ కారులందరికి ఇచ్చిన హామీలను జూన్ 2వ తేదిలోపు అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ యాలాల మహేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం విలేకర్లతో మాట్లాడుతూ.... తెలంగాణ ఉద్యమ కారులందరికి 250గజాల ఇంటి స్థలం, పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని 6గ్యారంటి హామీలల్లో హామీ ఇవ్వడం జరిగిందన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు, రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్లలో 20శాతం కోటా ఉద్యమకారులకు కేటాయించాలని కోరారు. ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి 10వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలన్నారు. తెలంగాణ సాంస్కృత విభాగంలో వెయ్యి ఉద్యోగాలు కల్పించి ఉద్యమ కళాకారులకు ఇవ్వాలన్నారు.

# దేశంలో ఉపాధి అవకాశాలు లేక విచ్ఛిన్నమవుతున్న కుటుంబాలు

**–సీపీఐ రాష్ట్ర సభ్యులు డీ.ఎస్.ఆర్ మోహన్‌రెడ్డి**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 28) : దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు లేన్నందున కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం అవుతుందని సీపీఐ రాష్ట్ర సభ్యులు డీ.ఎస్.ఆర్ మోహన్‌రెడ్డి అన్నారు. సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో చేవెళ్లలోని సత్యసాయి గ్రామర్ స్కూల్‌లో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి జనసేవాదళ్ శిక్షణ శిబిరం పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో 4వ దేశంగా ఉద్భవించిందని బీజేపీ చెప్పడం ఎంతవరకు సమంజసమన్నారు. దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కల్పించే సూక్ష్మ,చిన్న పరిశ్రమలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. దేశం అభివృద్ధి చెందుతుందని చెప్పుతునే మరోవైపు 80కోట్ల మందికి రేషన్ షాపుల్లో నిత్యావసర సరుకులు అందిస్తున్నారని చెప్పారు. ప్రైవేట్ రంగాల్లో పనిచేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కూడా కల్పించడంలేదన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ కనుసైగాల్లో బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను కార్పోరేట్ శక్తులకు అప్పన్నంగా కట్టబెడుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. ఈకార్యక్రమంలో జాతీయ జనసేన ఇన్స్ట్రక్టర్ మురళి, కేరళ ఇన్స్ట్రక్టర్ టిజి.విష్ణు, తెలంగాణ రాష్ట్ర ఇన్స్ట్రక్టర్ గోష్క మోహన్, మారుపాక అనిల్‌కుమార్, సిద్దినేని కరుణకుమార్, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కె.రామస్వామి, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభులింగం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, మండల పార్టీ కార్యదర్శి సత్తిరెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, మీనాక్షి, బీకేఎంయూ జిల్లా అధ్యక్షులు జె.అంజయ్య తదితరులు ఉన్నారు.

## గ్రామ పంచాయతీల బిల్లులు చెల్కించమంటే అక్రమ అరెస్టుల



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మే:28): మాజీ సర్పంచ్ లు గ్రామాలలో పనులు చేసిన బిల్లులు చెల్లించమని అడిగితే అరెస్టుల ఆ నీ మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు మిదిగడ్డ బాబూరావు అవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన అని గొప్పలు చెప్పుకొంటున్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంబడే అక్రమ అరెస్టు లు ఉండవని, ప్రజాస్వామ్యాన్ని కపడుకుంతమని అన్న ప్రభుత్వ మాటలు ఎక్కడ ఉంది అని ఆయన అన్నారు. మేముగత ప్రభుత్వం లో పనులు చేసిన బిల్లులు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అడుగడుగునా అక్రమ అరెస్టు లు, గృహ నిర్భంధ ము చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచులు చలో హదరాబాద్ అని పిలుపు మేరకు మేము అందరం వెళ్ళడానికి సిద్దంగా ఉన్న సమయములో స్థానిక పోలీస్ లు అరెస్టు చేశారు అని మిధిగడ్డా బాబూరావు అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ గ్రామపంచాయతీ లకు 1200. వందల కోట్ల రూపాయలు రావాలని ఆయన అన్నారు. అంతా పెద్ద మొత్తానికి కేవలం 153. కొట్లే అని ఆయన అన్నారు. ఎది ఏమైనా ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మా పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

# కుక్క కాటుకు వాక్సిన్ వేయించుకోకపోవడంతో మహిళమృతి

**పెద్దేముల్, మే28 :**
పెద్దేముల్ మండలం జనగాం గ్రామానికి చెందిన నారబోయిన లక్ష్మి(35)కి మూన్నాలుగు నెలల క్రితం వారు పెంచుకున్న కుక్కపిల్ల ఆమె వేలును కరిచింది. అయితే అది చిన్న పిల్ల కదా అని ఇంట్లో ఉన్న పసుపు మంచినూనే రాసి వదిలేశారు. కుక్కకాటుకు వ్యాక్సిన్ వేయించుకోలేదు. ఇది మనకుక్కనే కదా... అది కూడా చిన్న పిల్ల కదా దానితో ఏమవుతుందని నిర్లక్ష్యం చేశారు. అపుడు ఆరోజు ఆమె చేసిన నిర్లక్ష్యానికి తన ప్రాణాన్నే కోల్పోయింది. వివరాలలోకి వెళితే... పెద్దేముల్ మండలం జనగాం గ్రామానికి చెందిన నారబోయిన లక్ష్మి కుటుంబ సభ్యులు ఒక కుక్కపిల్లను పెంచుకున్నారు. అయితే ఏంజరిగిందో తెలియదు కాని 4 నెలల క్రితం ఆకుక్కపిల్ల ఆమె వేలును కరిచింది. అయితే ఆమె అది తాము పెంచుకున్న కుక్కపిల్లనే కదా ఏమికాదులే అని కేవలం ఇంట్లో ఉన్న పసుపు, నూనెవేసి వదిలేసింది. చిన్న పిల్లకాదా ఏమీకాదనే నమ్మకంతో వ్యాక్సిన్ వేయించుకునేందుకు ఆమె ఆసక్తి చూపించలేదు. తరువాత కుక్క కరిచిన గాయం మానింది. కాని అది మూన్నాలుగు రోజుల నుండి దాని ప్రభావం చూపెట్టింది. లక్ష్మి మూడు రోజుల క్రితం నుండి అనారోగ్యానికి గురైంది. కాని కుటుంబ సభ్యులు ఎవరు కూడా అది కుక్కకాటుతో జరుగుతున్నదని గుర్తించలేకపోయారు. ఆమెకు కాస్త అనారోగ్యం ఏర్పడడంతో ఆర్ఎం పీ వైద్యుల వద్దకు వెళ్లి చికిత్సలు చేయించారు. కాని ఆమె అనారోగ్యం మెరుగుపడకపోగా పెరుగుతూనే పోతోంది. సోమవారం రాత్రి ఆమె పూర్తిగా పిచ్చిపిచ్చిగా చేస్తుండడంతో కుటుంబ సభ్యులు వైద్యం కోసం ఆమెను పొద్దున్నే తాండూరు జిల్లాసుపత్రికి తీసుకుపోయారు. అక్కడ ఉన్న నర్సు ఏదో ఇంజక్షన్ ఇచ్చి డాక్టర్ 9.30-10గంటలకు వస్తారని, అప్పటి వరకు ఆగాలని చెప్పింది. టెస్టులు చేయించాల్సి ఉంటుందని, రిపోర్టులను చూసి వైద్యం అందిస్తారని తెలిపింది. కాని ఆమె పరిస్థితిని చూసి అప్పటి వరకు కుటుంబ సభ్యులు ఆగలేక




వికారాబాద్ తీసుకువెలదామని బయలు దేరారు. తీరా ద వికారాబాద్ లోని ఆస్పత్రికి వెళ్లేలోపే ఆమె మృతి చెందింది. దీంతో కుటుంబంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అకస్మిక తనిఖీలు

### సదుపాయాలపై ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా పౌరసరఫరాల మేనేజర్



**ఘట్కేసర్/ఘట్కేసర్ రూరల్, మేజర్ న్యూస్(మే,28):** జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సరైన సదుపాయాలపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ ఎల్. సుగుణ బాయి ఆధ్వర్యంలో ఏదులాబాద్, మాదారం, ప్రతాపసింగారం కేంద్రాల్లో అకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా ఆమె రికార్డులను పరిశీలించారు. కేంద్రాల్లో తగినంత హమాలీలను నియమించకపోవడం, తూకం



అనంతరం ధాన్యాన్ని రైస్ మిల్లులకు వెంటనే తరలించకపోవడం వంటి అంశాలపై ఇన్‌చార్జ్‌లను ప్రశ్నించారు.
అవసరమైన టార్పాలిన్లు, తూకం యంత్రాలు, తేమ మీటర్లు వంటివి తగినంతగా సిద్ధంగా ఉంచాలని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతు వివరాలను ట్యాబ్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. రైతులు తమ ధాన్యం అమ్మిన 48 గంటల్లోగా వారి ఖాతాలోకి నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

# ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ

## చేసిన డివిజన్ తనిఖీ అధికారి ప్రసన్న లక్ష్మి

- తాండూర్ మండల కేంద్రంతో పాటు ఫర్టిలైజర్ దుకాణాలను
- తాండూర్ వ్యవసాయ అధికారి కొమరయ్యతో కలిసి బుధవారం తనిఖీలు చేశారు



**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ మే 28 :-** తాండూరు మండల పరిధి మరియు పట్టణంలో విత్తనాల దుకాణాలను బుధవారం వ్యవసాయాధికారి కుమారయ్యతో కలిసి తాండూరు డివిజన్ ప్రత్యేక అధికారి ప్రసన్న లక్ష్మి. సీడ్స్ అండ్ ఫర్టిలైజర్, డీలర్ షాపులనుఆకస్మికంగా తనిఖీ చేశా రు. స్టాకు రిజిష్టర్‌లను, నిల్వలను పరిశీలించారు. తనిఖీ అధికారి ప్రసన్నలక్ష్మి వ్యవసాయాధికారి కుమరయ్య మాట్లాడు తూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, రశీదులు అందించాలని సూచించారు. వ్యవసాయ రైతులు మందుల దుకాణాలలో విత్తనాలకు సరైన రసీదులు తీసుకోవాలని సూచించారు రైతులు లూజు విత్తనాలు కొనుగోలు చేసి నష్టపోవద్దని సూచించారు డి ఏ పి ప్రతి షాపులో తగిన మోతాదులో రైతులకు అందుబాటులో ఉంచాలని మందుల షాపులలో రికార్డులు సక్రమంగా లేకపోవడంతో రేపటిలోగా సరి చేసుకోవాలని దుకాణ యజమానులకు సూచించారు సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ పెష్టి సైడ్ దుకాణాల లైసెన్సులను తనిఖీ చేశారు .




### నేడు తాండూరులో జరిగే జాబ్ మేళాను

# సద్వినియోగం చేసుకోవాలి

### ఏర్పాట్లను పర్యవేక్షణ చేసిన ఎమ్మెల్యే



**తాండూరు మేజర్ న్యూస్, (మే 28)** తాండూరు టౌన్‌లో నేడు గురువారం నాడు జరిగే జాబ్ మేళా ను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి అని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. జాబ్ మేళా జరిగే వినాయక పంక్షన్ హాల్ ను బుధవారం నాడు సాయంత్రం సందర్శించి, మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ నేడు పెద్ద ఎత్తున జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందులో యాభై రెండు కంపెనీలు వారు పాల్గొంటున్నారు అని అన్నారు. ఇందులో పదివేల మందికి ఉద్యోగాలు లభిస్తాయి అని ఎమ్మెల్యే అన్నారు. ఈ జాబ్ మేళా ను అందరు సద్వినియోగం చేసుకోవాలి అని చెప్పారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ధార సింగ్, బాల్ రెడ్డి, అభిబ్ లాల, లొంకా నర్సిములు, బంటు వేణుగోపాల్, ప్రభాకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

### నేడు ప్రైవేట్ రంగంలో నిరుద్యోగ

# యువతకు ఉద్యోగ జాతర

- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో జాబ్ మేళాను విజయవంతం చేద్దాం
- మండల కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు జక్కేపల్లి అమృతప్ప



యాలాల మేజర్ న్యూస్:(మే 28) తాండూరు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో నేడు తాండూరు పట్టణంలోని వినాయక కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేస్తున్న మెగా జాబ్ మేళాను నిరుద్యోగులు తరలివంచి ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని యాలాల మండల కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు జక్కేపల్లి అమృతప్ప అన్నారు,ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...యాలాల మండలంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడమే ఏకైక లక్ష్యంగా తాండూరు చరిత్రలో మొదటి సారి 11వేల ఉద్యోగాల కల్పించేందుకు ఏర్పాటు చేసిన జాబ్ మేళా చారిత్రాత్మకమన్నారు. ప్రతి ఇంటి నుంచి నిరుద్యోగిని జాబ్ మేళాకు తరలించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.సీఎం రేవంత్ రెడ్డి సంకల్పంతో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నిరుద్యోగుల కోసం చేస్తున్న కృషికి ధన్యవాదాలు తెలిపారు.

### నాగలతకు లక్ష యాబై వేల

# ఆర్థిక సహాయం చేసిన మల్లారెడ్డి



**మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 28) :**మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని 16వ వార్డులో గల రాఘవేంద్ర నగర్ కాలనీకి చెందిన విజయేంద్రుల నాగలత బ్రెస్ట్ క్యాన్సర్‌తో బాధపడుతుందని మాజీ కౌన్సిలర్ ఉమానాగరాజు ద్వారా విషయం తెలుసుకున్న మేడ్చల్ నియోజకవర్గ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి రూ.1.50 లక్షల ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ పురపాలక సంఘం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ యాదవ్, జగన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.